# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 02, జూన్ 2026 16 పేజీలు




## కాళేశ్వరంలో ముగిసిన సరస్వతి అంత్య పుష్కరాలు

**అందరి కృషితోనే పుష్కరాలు విజయవంతం... చిన్న ఫిర్యాదుకూ తావులేకుండా నిర్వహించడం గొప్ప విజయం...**

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్**

మహాదేవపూర్, జూన్ 1, ప్రభాతవార్త

కాళేశ్వరంలో నిర్వహించిన సరస్వతి అంత్య పుష్కరాలు విజయవంతంగా పూర్తయ్యాయని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ తెలిపారు. సోమవారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో పుష్కరాల నిర్వహణలో విశేషంగా కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గత 12 రోజులుగా నిరంతరాయంగా కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరి సేవలు అమూల్యమని ప్రశంసించారు. చిన్నపాటి పిర్యాదు కూడా రాకుండా పుష్కరాలను సమర్థవంతంగా నిర్వహించడం గొప్ప విజయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని, వారి అంకితభావానికి ధన్యవాదాలు తెలిపారు. ఒక శాఖ అని కాకుండా అన్ని శాఖలు, మీడియా, పోలీస్, పరిశుభ్రత కార్మికులు, వ్యర్థాల నిర్వహణలో పాల్గొన్న సిబ్బంది అందరికీ ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ప్రతి ఒక్కరి సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ నిద్రాహారాలు మానుకుని నిరంతర పర్యవేక్షణతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె వివరించారు. వచ్చిన ప్రతి భక్తుడు సంతృప్తిగా అమ్మవారి, స్వామివారి దర్శనం చేసుకుని క్షేమంగా తిరిగి వెళ్లారని



2 లో..





## సరస్వతి అంత్య పుష్కరాలు విజయవంతం...

**పుష్కరాల విధి నిర్వహణలో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు...**

**అంత్యపుష్కరాల ముగింపు సభలో మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్ కుమార్**



మహాదేవపూర్, జూన్ 1, ప్రభాతవార్త :సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ముగింపుకు ముఖ్య అతిథిలుగా పాల్గొన్న రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...గత ఆది పుష్కరాలు, ఇప్పటి అంత్య పుష్కరాలు విజయవంతంగా నిర్వహించుకున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అద్భుతమైన ఏర్పాట్లు చేసిందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక జి ఓ ద్వారా 200 కోట్లు మంజూరు చేశారని తెలిపారు.ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు నమ్మికతో ఈ కాళేశ్వరం దర్శనానికి వస్తుంటారని,సరస్వతి పుష్కరాలు మొట్టమొదటి సారి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు.గత ఏ ప్రభుత్వంలో జరగని విధంగా ఈ పుష్కరాలు నిర్వహించామని హర్షం వ్యక్తం చేశారు. అందరికి మంచి జరగాలని కాశీ పండితులచే హారతి నిర్వహించామని అలాగే సరస్వతి మాతను, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

2 లో..



16 లో..

## నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

కాటారం, జూన్ 1, ప్రభాతవార్త

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు మంజూరు పత్రాలను అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎన్ గార్డెన్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కాటారం, మల్హర్, మహా దేవపూర్, మహా ముత్తారం మండలాలకు చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుని సోమవారం పెద్ద ఎత్తున నాలుగు మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. మంజూరైన లబ్ధిదారులు 45 రోజులలోగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో అర్హులకు లబ్ధి జరగలేదని ఈ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తూ ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నా మన్నారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు సరిపడ ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ఒక సంవత్సరంలో 20 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను మహిళలకు అందించామని తెలిపారు. మహిళలను

## ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**



16 లో..

## జిల్లా స్థాయి ప్రజావాణి దరఖాస్తులు 173

**ప్రజల సౌకర్యార్థం స్థానిక స్థాయిలో ప్రజావాణి నిర్వహణ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



# సరస్వతి అంత్య పుష్కరాలు విజయవంతం...







మొదటి పేజీ తరువాయి..

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానంలో చివరి రోజు అంగరంగ వైభవంగా కార్యక్రమాలు జరిగాయనిభక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చొరవకు ధన్యవాదాలు. పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన అధికారులకు ధన్యవాదాలు. ఈ క్షేత్రం ఇంకా అభివృద్ధి చెందాలని కోరుతున్నానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విప్ విజయ రమణ రావు మాట్లాడుతూ గత ఆది పుష్కరాలు, ఇప్పటి అంత్య పుష్కరాల లు విజయవంతంగా నిర్వహించుకున్నాం. అధికార యంత్రాంగం అద్భుతమైన ఏర్పాట్లు చేసింది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చొరవతో 200 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేశారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు ఈ కాళేశ్వరం దర్శనానికి వస్తుంటారు. సరస్వతి పుష్కరాలు మొట్టమొదటి సారి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి భక్తులకు అని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూగతంలో కాళేశ్వరానికి ఇప్పటి కాళేశ్వరానికి చాలా తేడా ఉందని తెలిపారు. ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో చూసినా కాళేశ్వరం గురించి విస్తృతంగా వస్తుందని తెలిపారు. కాళేశ్వరం త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేయడం నా అదృష్టమని, ఇక్కడి స్మృతులను నేను ఎప్పటికీ మర్చిపోనని ప్రభుత్వం తరుపున ఏర్పాట్లు చాలా బాగున్నాయని తెలిపారు. భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి భారత దేశంలో చరిత్రాత్మక కాళేశ్వర ఆలయానికి 200 కోట్లు నిధులు మంజూరు చేయడం, గోదావరి పుష్కరాలకు 1000 కోట్లు ఇవ్వడం ముఖ్య మంత్రి ముందు చూపుకు నిదర్శనమని తెలిపారు. పుష్కరాల విజయ వంతానికి కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూకాళేశ్వర ముక్తేశ్వర ఆలయం యమ ధర్మరాజు తపస్సు చేశారని శ్రీరాముడు నడయాడిన ప్రాంతం అని అంత గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. కాళేశ్వరం ప్రాంతం ప్రపంచానికి తెలిసే విధంగా అద్భుతమైన ఏర్పాట్లు, సరస్వతి నవరత్న మాలా హారతి, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లను చూసి భక్తులు అభినందనలు తెలుపుతున్నారని తెలిపారు. కాళేశ్వరం ప్రాంతం గురించి నేడు ప్రపంచానికి తెలిసిందన మీడియా విస్తృత ప్రచారంతో విదేశీయులు కూడా వచ్చి ఇక్కడ పుష్కర స్నానం ఆచరించారని తెలిపారు. 200 కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ మే 21 నుండి ఈరోజు వరకు 12 రోజులు పుష్కరాలు వైభవంగా నిర్వహిం చామన్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమంలో సరస్వతి నది అంతర్వాహిని గా ప్రవహిస్తుందని తెలిపారు. సరస్వతి పుష్కరాలుకు ప్రభుత్వం 60 కోట్లు మంజూరు చేసిందన్నారు. సంవత్సర కాలంలో ఘాట్స్ నిర్మాణం, మరుగుదొడ్లు, మంచి నీటి సరఫరా మ్యూజియం నిర్మాణం లాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టామని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 200 కోట్ల రూపాయలు మంజూరు చేసి కాళేశ్వరం మాస్టర్ ప్లాన్ కు శంకుస్థాపన చేశారని తెలిపారు. గోదావరి పుష్కరాలకు బాసర నుండి భద్రాచలం వరకు గోదావరి నది పరివాహక జిల్లాల దేవాలయాల అభివృద్ధికి గోదావరి పుష్కరాలకు 1000 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులు ఇలాంటి పుణ్య కార్యక్రమాలలో పాల్గొనడం ఎంతో గొప్ప అదృష్టమనిఆధ్యాత్మిక కార్యక్రమాలు ద్వారా కాళేశ్వరం గొప్ప వైభవాన్ని సంతరించుకుందని తెలిపారు. ఈ పుష్కరాలకు భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసిన ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అధికారులకు, పెద్ద కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ12 అంవత్స రాలకు ఒకసారి వచ్చే పుష్కరాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకి గర్వకారణం అది పుష్క రాలు, అలాగే అంత్య పుష్కరాలకు ఏర్పాట్లను పకడ్బందీ చేశాం. అన్ని శాఖల సమన్వయంతో పుష్కరాలు నిర్వహించాం. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సరస్వతి అంత్య పుష్కరాలు కు ఏర్పాట్లు చేశాం. 12 రోజుల పుష్కరాలు లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేశాం. గోదావరి పరివాహక జిల్లాల కలెక్టర్లను సైతం ఆహ్వానించి వచ్చే ఏడాది నిర్వహించే గోదావరి పుష్కరాలకు ఒక తొలి మెట్టుగా ఈ పుష్కరాలు నిర్వహించామని తెలిపారు. అనంతరం కాళేశ్వర వైభవం పుస్తకాన్ని మంత్రులు ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు.

# కాళేశ్వరంలో ముగిసిన సరస్వతి అంత్య పుష్కరాలు...

మొదటి పేజీ తరువాయి..

తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో గోదావరి పుష్కరాలను కూడా మరింత వైభవంగా నిర్వహించాలని, ఈ అనుభవాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకుని మరింత మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, దేవాదాయ శాఖ ఆర్జేడీ రామకృష్ణా రావు, డిప్యూటీ కమిషనర్ సునీత, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోరపెల్లి వద్ద అదుపుతప్పిన తార్ వాహనం

## కారులో చిక్కుకుని యువకుడు మృతి

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. జగిత్యాల పట్టణం మహాలక్ష్మి నగర్ నివాసి దాసరి అరుణ్ ప్రకాష్ తన మహేంద్ర తార్ వాహనంలో స్నేహితులు అశ్విన్, నివేష్‌లతో కలిసి 2026 మే 31న రాత్రి ప్రయాణిస్తుండగా మోరపెల్లి గ్రామ శివారులో ఈ ఘోర ప్రమాదం సంభవించింది. అరుణ్ ప్రకాష్ వాహనాన్ని నడుపుతుండగా, నివేష్ ముందు సీటులో, అశ్విన్ వెనుక సీటులో కూర్చున్నారు. ఈ క్రమంలో వాహనం అదుపుతప్పి డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. ప్రమాదాన్ని గమనించిన స్థానిక గ్రామస్తులు వెంటనే స్పందించి, బావిలో పడ్డ అశ్విన్, నివేష్‌లను చాకచక్యంగా కాపాడారు. అయితే అరుణ్ ప్రకాష్‌ను కాపాడేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు, అతను వాహనంతో సహా బావిలో లోతుగా మునిగిపోయాడు. సమాచారం అందుకున్న సహాయక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని, క్రేన్ సహాయంతో సుదీర్ఘంగా శ్రమించి జూన్ 1వ తేదీ తెల్లవారుజామున అరుణ్ ప్రకాష్ మృతదేహాన్ని, వాహనాన్ని బావి నుండి బయటకు తీశారు. స్వల్ప గాయాలైన అశ్విన్, నివేష్‌లను చికిత్స నిమిత్తం జగిత్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి దాసరి మీనయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి



## జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, జూన్ 1 ప్రభాతవార్త**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా స్థాయి పర్యావరణ పరిరక్షణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్‌ఓ పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ఒక శాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి వ్యక్తి బాధ్యతగా భావించి ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పులు, పెరుగు తున్న కాలుష్యం, సహజ వనరుల క్షీణత వంటి సవాళ్లను ఎదు ర్కొనేందుకు పర్యా వరణ పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టనున్న కార్యక్రమాలను గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విస్తృతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 1 నుండి 12 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమాలు ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించేలా ఉండాలని, ప్రతి గ్రామం, విద్యాసంస్థలు, ప్రతి ప్రభుత్వ కార్యాలయం ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, నాటిన ప్రతి మొక్కను పెంచి పెద్ద చెట్టుగా తీర్చిదిద్దినప్పుడే కార్యక్రమం విజయవంతమవుతుందని అన్నారు. అనంతరం జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు తమ తమ పరిధిలో సమన్వయంతో పనిచేయాలని కోరారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు 55 లక్షల మొక్కల నాటే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని, ఆ లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50 శాతానికి పైగా అటవీ విస్తీర్ణం ఉందని, అన్ని శాఖల సమన్వయంతో గత రెండు సంవత్సరాలుగా ఒక్క ఎకరం పోడు భూమి కూడా నరికివేయకుండా సంరక్షించగలిగామని తెలిపారు. జిల్లాలో పామాయిల్, జామాయిల్, వెదురు తదితర పంటల సాగు విస్తరించడంతో జిల్లా పచ్చదనంతో కళకళలాడుతోందని, రాష్ట్రంలో పచ్చదన పరిరక్షణలో జిల్లా రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన పర్యావరణ పరిరక్షణ గోడపత్రికను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆవిష్కరించారు. అనంతరం అటవీ శాఖ సిబ్బంది విధుల నిర్వహణలో భద్రతకు ఉపయోగపడే సేఫ్టీ కిట్లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సమావేశంలో అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా నాయకులు

**ప్రభాతవార్త కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వివిధ పత్రికలు చానల్స్ లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో కలెక్టర్, ఎస్పీలను పూల బొకే తో, శాలువాతో సత్కరించి అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా అధ్యక్షులు జే .వెంకటరత్నం మాట్లాడుతూ అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలని, ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, జర్నలిస్టులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి, జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని, జర్నలిస్టు కుటుంబాలకు ప్రైవేటు వైద్యశాలలో రాయితీతో కూడిన వైద్య సౌకర్యం అందించాలని, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే పాస్ పునరుద్ధరించాలిని, జర్నలిస్టు వాహనాలకు పోలీస్ స్టిక్కర్ ఏర్పాటు చేయాలిని, ప్రతి జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించాలిని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు రమణారెడ్డి, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు జె. వెంకటరత్నం, కార్యదర్శి జే. రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి నాగచంద్ర, ఐజేయూ, జిల్లా నాయకులు జె వీరభద్రం, జైనుల్లా, సభ్యులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

**బయ్యారం, జూన్ 1, ప్రభాతవార్త:**



నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని మండలంలోని జగ్గుతండా ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనేక ఏళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు, ఆలోచనల మేరకు సోనియాగాంధీ రాష్ట్ర ప్రజల చిరకాల కోరికను తీర్చారని ఈ సందర్భంగా వీరస్వామి గుర్తుచేశారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

## -ఎమ్మెల్యే కోరం కనకయ్య



**బయ్యారం, జూన్ 1, ప్రభాతవార్త:**

పేద ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారానే సాధ్యమవుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం మండలంలోని సంతులాల్ పోడు తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కొత్త ఇంటిలోకి ప్రవేశించిన లబ్ధిదారులను అభినందించి వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దీపిక, హౌసింగ్ డిఈ రాజన్న, ఏఈ ప్రియాంక, సర్పంచ్ గుగులోతు మణి, సీఐ రవీందర్, ఎస్సై ప్రశాంత్‌బాబు, సెక్రటరీ కుటుంబరావు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి జతీన్‌కు సన్మానం



**చిన్నగూడూరు, జూన్ 1, ప్రభాతవార్త:**

హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ పదవ వార్షికోత్స వంలో ప్రతిభ కలిగిన విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో భాగంగా చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన పత్తిపాక జతీన్ ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో 466/470 సాదించడంతో ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు మండల ప్రజలు అభినందించారు.

### ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు నాగేశ్వర్‌కు ఆహ్వానం

**చిన్నగూడూరు, జూన్ 1, ప్రభాతవార్త:**

7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు మహబూబాబాద్ చెందిన ప్రముఖ వ్యాయామ ఉపాధ్యాయుడు జక్కి నాగేశ్వర్‌కి విశిష్ట ఆహ్వానం అందింది. హైద్రాబాద్‌లోని గ్లోబల్ యూనివర్సిటీ వేదికగా జూన్ 6,7తేదీల్లో



నిర్వహించనున్న మహాసభల్లో పాల్గొనాల్సిందిగా శ్రీశ్రీ కళావేధిక నిర్వహకులు అధికారిక ఆహ్వానాన్ని పంపించారు. జక్కి నాగేశ్వర్‌కు ఆహ్వానం అందడం పట్ల విద్యా, సాహిత్య వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. జక్కి నాగేశ్వర్ మాట్లాడుతూ తెలుగు భాషకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు రావడానికి నిర్వహిస్తున్న మహాసభల్లో పాల్గొనే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు.

## పొలాలకు దారికోసం రైతుల ధర్నా



**బచ్చన్నపేట, జూన్ 1 ప్రభాతవార్త :**

బండనగరం గ్రామరైతులు, కాశిముస్లిం కుటుంబాలు తమ పొలాలకు, ఇళ్లకువెళ్లే వందేళ్ల నాటి దారిని కొందరు అక్రమంగా మూసివేశారని ఆరోపిస్తూ సోమవారం బచ్చన్నపేట తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వెంటనే దారిని పునరుద్ధరించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాధితుల కథనం ప్రకారం.. బండనగరం-లద్నూర్ మార్గం వెంబడిఉన్న ఈ బాటను రైతులు తరతరాలుగా వినియోగిస్తున్నారు. అలాగే 20ఏళ్లుగా అక్కడ నివసిస్తున్న కాశిముస్లిం కుటుంబాలకు కూడా ఇదే ప్రధాన రాకపోకల మార్గం. దారిని మూసివేయడంతో పొలాలకు వెళ్లడం, నిత్యావసరాలు తెచ్చుకోవడం, పిల్లలను పాఠశాలలకు పంపించడం కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి దారిని పునరుద్ధరించాలని రైతులు, కాశి ముస్లిం కుటుంబాలు కోరారు.

## వనదర్శిని కార్యక్రమం



**బచ్చన్నపేట, జూన్ 1 ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జనగామ అటవీరేంజ్ పరిధిలోని బచ్చన్నపేట బీట్‌లో ఆదివారం వనదర్శిని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గ్రామస్థులకు అడవులపరిరక్షణ, పర్యావరణ సమతుల్యత, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. అడవులను కాపాడుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైనగాలి, నీరు అందుతాయని, ప్రతీఒక్కరూ మొక్కలునాటి వాటిని సంరక్షించాలని అటవీశాఖ అధికారులు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, ఫారెస్ట్ బీట్‌ఆఫీసర్లు ధర్మరాజ్, రవి, గ్రామసర్పంచ్ సందీప్, ఉపసర్పంచ్ శ్రీకాంత్, వీఎస్ఎస్ చైర్మన్ బాలయ్య, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అటవీశాఖ సిబ్బంది, విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పండుగలా గృహ ప్రవేశాలు..



**కొడకండ్ల, జూన్ 1 ప్రభాతవార్త:**

కొడకండ్ల మండలకేంద్రంలో సోమవారం ఇందిరమ్మఇండ్ల గృహప్రవేశాలు పండుగలా జరిగాయి. ఇందిరమ్మ ఇళ్లపథకంలో నిర్మించిన ఇండ్లకు ఆనందోత్సాహాల నడుమ స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి రిబ్బన్ కట్‌చేసి లబ్దాదారులచే గృహప్రవేశం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎండి.గౌసియా సర్వర్, ఈదుల స్పందన నరేష్, కొలిపాక వెంకన్నల కుటుంబాలకు చెందిన నూతనగృహాలను సందర్శించిన ఎమ్మెల్యే గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. పేద ప్రజలకు సొంతింటికల నెరవేర్చడం ప్రభుత్వలక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్లపథకం ద్వారా అనేక కుటుంబాలు సంతోషంగా, గౌరవంగా జీవనం సాగిస్తున్నాయన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అనిల్‌బాబు, స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్, వార్డు మెంబర్లు వంశీకృష్ణ, కాంగ్రెస్ నాయకులు సురేష్‌నాయక్, యెన్నం శ్రీనివాస్, మసురం రవీందర్, వలభోజు రమేష్, ప్రజాప్రతినిధులు, మహిళలు, గ్రామస్తులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి



**దుగ్గొండి, జూన్ 1, ప్రభాతవార్త**

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండల ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు అందిస్తుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాభోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సలోమి, హెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, హెచ్‌ఈవో సాంబయ్య, ఎల్లీ స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ఎంపివోగా జగదీష్



**చెన్నారావుపేట, జూన్ 1, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండల పంచాయతీ అధికారిగా తండా జగదీష్ నియమితులయ్యారు. ఇక్కడ ఎంపివోగా పనిచేసిన శ్రీధర్ రాజు ఎంపిడివోగా ఖమ్మం జిల్లాకు పదోన్నతిపై వెళ్లారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే సాదారణ బదిలీలు చేపట్టింది. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లాలో ఎంపివోగా పనిచేస్తున్న జగదీష్‌ను చెన్నారావుపేట మండలానికి బదిలీ చేసింది. దీంతో ఆయన సోమవారం విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. కాగా నూతనంగా ఎంపివోగా వచ్చిన ఎంపివోను పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు కార్యదర్శులు వికాస్, రాజు, శ్యామప్రసాద్, నర్సింహరాములు, మహేష్ తదితరులు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సన్మానించారు.

## తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాల ఫలితం

**బయ్యారం, జూన్ 1, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని బయ్యారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు అజ్మీర కల్పననాయక్ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# కాటారం వార్త

## గ్రామీణాభివృద్ధికే ప్రభుత్వ ప్రాధాన్యత

**నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**ధన్వాడలో ఇందిరమ్మ ఇళ్లు, నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**

కాటారం, జూన్ 1, ప్రభాతవార్త



ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం కాటారం మండలం దన్వాడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంత్రి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఇందిరమ్మ ఇళ్లను మరియు గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ భవనం నిర్మాణం ద్వారా గ్రామ ప్రజలకు పరిపాలన సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు ఉండదని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ృ, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ధన్వాడ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**ఉదయం 7:30 గంటలకల్లా అధికారులు ఐడీఓసీ కార్యాలయానికి చేరుకోవాలని కలెక్టర్ ఆదేశం**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో మినిట్ టు మినిట్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఘనంగా వేడుకలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ముఖ్య అతిథి 2వ తేదీ ఉదయం 7:25 గంటలకు కేటీపీపీ చెల్పూర్‌లోని గోదావరి విశ్రాంతి భవనం నుండి బయలుదేరి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు పుష్పాంజలి ఘటిస్తారని తెలిపారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయానికి చేరుకుని ఐడీఓసీ వద్ద గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ హానర్) స్వీకరణ అనంతరం, ముఖ్య అతిథి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం మరియు తెలంగాణ గీతం ఆలాపనలో పాల్గొంటారని తెలిపారు. తదుపరి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించి రాష్ట్ర సాధనలో అమరుల కుటుంబ సభ్యులను సత్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు అనంతరం హైటీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది ఉదయం 7.30 గంటల వరకు ఐడిఓసి కార్యాలయానికి చేరుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం తో సాకారమైన 'సొంతింటి' కల

**లబ్ధిదారుల కళ్లలో ఆనందం..**

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

**పాల్గొన్న సర్పంచ్ పాగే వైకుంటం, ఎంపీడీఓ సాయి పవన్**

పలిమెల, జూన్ 01, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల పరిపాలన కాలంలోనే పేదల సొంతింటి కలలను నిజం చేస్తూ దూసుకుపోతోంది. ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ప్రత్యేక ఆదేశాల మేరకు పలిమెల మండలం పంకెన గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తవుతున్నాయి. ఇందులో భాగంగానే గ్రామానికి చెందిన మహిళా లబ్ధిదారులు కమ్మల రమ్య, మోతే సునీత, రేనుకుంట్ల మంజుల నూతన ఇందిరమ్మ ఇళ్లకు బుధవారం నాడు అత్యంత వైభవంగా గృహ ప్రవేశాలు నిర్వహించారు.



**పేదల పెన్నిధి "ఇందిరమ్మ ఇళ్ల పథకం"...**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికి నీడ కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల పథకం' గ్రామీణ ప్రాంతాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తోంది. గతంలో ఇళ్లు లేక, అద్దె ఇళ్లలో, పూరి గుడిసెల్లో మగ్గిపోయిన పేద కుటుంబాలకు ఈ పథకం కొండంత అండగా నిలిచింది. పారదర్శకమైన లబ్ధిదారుల ఎంపిక, సకాలంలో నిధుల విడుదల, మంత్రులు అధికారుల నిరంతర పర్యవేక్షణ కారణంగానే 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ ఇళ్లు ఇంత వేగంగా పూర్తి చేసుకోగలిగామని అధికారులు తెలిపారు.

**జీవితాల్లో వెలుగులు నిండిన వేల.....**

సొంత ఇల్లు అనేది మాకు ఒక కలలా ఉండేది. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మా జీవితాల్లో వెలుగులు నిండాయి. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆ కల నిజమైంది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇల్లు పూర్తయ్యేలా చూసిన మంత్రి గారికి, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్సవంలో పంకెన గ్రామ సర్పంచ్ పాగే వైకుంటం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి పవన్ ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి దిశా నిర్దేశంలో మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వినోద్ రెడ్డి, డి. శ్రీధర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మధుసూదన్ రావు, మాజీ సర్పంచ్ రాజయ్య, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని లబ్ధిదారులను ఆశీర్వదించారు.

## కాళేశ్వరంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు

**త్రివేణి సంగమంలో పుష్కర స్నానం**

**ఆచరించిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి**

మహాదేవపూర్, జూన్ 1, ప్రభాతవార్త

సరస్వతి అంత్య పుష్కరాల ముగింపు సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం కాళేశ్వరంలో పర్యటించారు. జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘంబట్ల దినేష్‌తో కలిసి ఆయన త్రివేణి సంగమ తీరానికి చేరుకుని, సరస్వతి నదిలో సాంప్రదాయబద్ధంగా పుష్కర స్నానం ఆచరించారు. పూర్ణకుంభంతో ఘన స్వాగతం...పుణ్యస్నానాల అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ మహేష్, అర్చకులు, అధికారులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి సన్నిధిలో మంత్రి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ శుభానంద దేవి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక అర్చనలు చేశారు. దర్శనానంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు మంత్రికి వేదాశీర్వచనం అందించగా.. ఆలయ ఈఓ మహేష్ స్వామివారి శేషవస్త్రంతో సన్మానించి, తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని, సరస్వతి అమ్మవారిని వేడుకున్నాను. అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గోదావరి పుష్కరాలకు ఘనంగా ఏర్పాట్లు....పూజల అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. రాబోయే గోదావరి పుష్కరాలను బాసర నుండి భద్రాచలం వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఇప్పటి నుంచే అన్ని రకాల ఏర్పాట్లు చేస్తోందని ప్రకటించారు. ప్రస్తుత సరస్వతి పుష్కరాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా నిర్వహించినందుకు గానూ ముఖ్యమంత్రికి, ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు గృహసౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**అర్హులకే ఇళ్లు అందుతాయన్న కలెక్టర్ రాహుల్ శర్మ**

మహాదేవపూర్, జూన్ 1, ప్రభాతవార్త



మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్లను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు గృహసౌకర్యం కల్పించడంలో కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..ఈ పథకం అమలులో పారదర్శకతను పాటిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బానో, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో పారిశుద్ధ్య కార్మికుడు మృతి

మల్హార్ రావు, జూన్ 1, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడుగా విధులు నిర్వహిస్తున్న గ్రామానికి చెందిన ఇందారపు చిన్న రాజయ్య అనే వ్యక్తి వడదెబ్బతో సోమవారం మృతి చెందాడు. గత కొన్ని సంవత్సరాలుగా తాడిచర్ల గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న రాజయ్య రోజు మాదిరి గానే సోమవారం విధులు నిర్వహిస్తుండగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన వడదెబ్బ తాకి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కార్యదర్శి సత్యనారాయణకు ఘన సన్మానం.

.. మహాదేవపూర్, జూన్ 1, ప్రభాతవార్త



గత మరియు ప్రస్తుత సరస్వతి పుష్కరాలను అత్యంత విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన కాళేశ్వరం పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణకు జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ఆయన తన సొంత జిల్లా అయిన మంచిర్యాలకి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే పుష్కరాల సమయంలో సత్యనారాయణ అందించిన సేవలను, ఆయన నిర్వహణ సామర్థ్యాన్ని తోటి పంచాయతీ కార్యదర్శులు ఈ సందర్భంగా కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన చూపిన చొరవ అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. అనంతరం జిల్లా పంచాయతీ కార్యదర్శులందరి తరపున ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, చిరు సన్మానం చేశారు. ఆయన రాబోయే రోజుల్లో తన సొంత జిల్లాలో కూడా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సహోద్యోగులు ఆకాంక్షించారు.

## నీలగిరి ప్లాంటేషన్లలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు.



భూపాలపల్లి టౌన్ , జూన్ 1, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ హిత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సోమవారం నుండి 12వ తేదీ వరకు 12 రోజుల పాటు వివిధ రకాల పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిర్వహించేందుకు అటవీ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికను రూపొందించారు. ఇందులో భాగంగా సోమవారం మొదటి రోజు భూపాలపల్లి రేంజ్ పరిధిలోని 2010, 2011 కమలాపూర్ నీలగిరి ప్లాంటేషన్లలో ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ప్లాంటేషన్లలో పేరుకుపోయిన ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, ఇతర పర్యావరణ హానికర వ్యర్థాలను సిబ్బంది, గ్రామస్తులు కలిసి ఏరివేసి శుభ్రం చేశారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో అడవుల పాత్ర కీలకమని, ప్లాస్టిక్ రహిత ప్లాంటేషన్లుగా మార్చడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామని అధికారులు తెలిపారు. ఈ పర్యావరణ హిత కార్యక్రమంలో ములుగు ఇన్‌చార్జ్ డివిజనల్ మేనేజర్ ఎం. శైలజ, భూపాలపల్లి ప్లాంటేషన్ మేనేజర్ బి. కరుణాకర్ రావు, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ ఫర్హాన తారా, కమలాపూర్ గ్రామ సర్పంచ్ ఎస్. వెంకట్రావుతో పాటు భూపాలపల్లి రేంజ్ అటవీ అభివృద్ధి సంస్థ సిబ్బంది, కమలాపూర్ గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కాటారం, జూన్ 1, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. కాటారంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, డీఎఫ్ఓ నవీన్ రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం ప్రజలు ఇండ్లలో పండ్ల మొక్కలు నాటేందుకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. చెట్లు తగ్గిపోవడం వల్ల వాతావరణంలో పెను మార్పులు వస్తున్నాయని, ఓజోన్ పొర దెబ్బతిని వాతావరణంలో వేడి పెరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాలు మరియు పట్టణాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రాజాబాబు, కాటారం



తహసీల్దార్ నాగరాజు, నాయబ్ తహసీల్దార్ రామ్మోహన్, కాటారం అటవీ శాఖ డీఆర్ఓ సురేందర్, అటవీశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ అడ్వాన్స్‌లో మెరిసిన భరత్‌రాజ్ నాయక్

గార్ల, జూన్1, ప్రభాతవార్త:



భారతదేశంలో ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీలో ప్రవేశం కోసం నిర్వహించే జెఈఈ అడ్వాన్స్ పరీక్షలో గార్ల మండలం చిన్నకృష్ణాపురం గ్రామానికి చెందిన భద్రునాయక్-కుమారి దంపతుల కుమారుడు యశ్వంత్ భరత్‌రాజ్ నాయక్ ఆల్ ఇండియా 12 (క్యాటగిరి), 17937ఓపెన్ ర్యాంకు సాధించి తల్లిదండ్రుల, గ్రామస్థుల, కాలేజీ యాజమాన్యం మన్ననలు పొందాడు. కాగా జెఈఈ మెయిన్స్ ఏప్రిల్‌లో విడుదలైన ఫలితాల్లో ఆల్ ఇండియాలో 70, జెఈఈ మెయిన్స్ పేపర్ 2 బి ఆర్క్, బిప్లానింగ్ పరీక్షలో ఆల్ ఇండియా 40వ ర్యాంకు సాధించాడు. దేశంలో ప్రతిష్ఠాత్మకమైన ఐఐటిలో చేరి శాస్త్రవేత్తగా అయి దేశ సేవ చేయాలనే కోరిక ఉందని విద్యార్థి తెలిపాడు.

## ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం



గార్ల, జూన్1, ప్రభాతవార్త:

గార్ల మేజర్ గ్రామపంచాయతీ 11వ వార్డులో మంద భవాని-వినీత్‌గౌడ్‌లు నూతన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోగా సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని రిబ్బన్ కట్‌చేసి నూతన గృహప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్ బానోత్ పార్వతిహతిరాం, ఎంపిడివో మంగమ్మ, తహశీల్దారు శారద, హౌసింగ్ ఏఈ మల్లికార్జున్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మహిళా కూలి మృతి..

. మహాముత్తారం మండలం నిమ్మగూడెంలో విషాదం....

మహాముత్తారం, జూన్ 1, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మండల పరిధిలోని నిమ్మగూడెం గ్రామానికి చెందిన గౌరవేన పోచక్క (58) అనే మహిళ సోమవారం వడదెబ్బ (ఎండదెబ్బ) తగిలి మృతి చెందింది. కుటుంబ సభ్యులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పోచక్క రోజువారీలాగే సోమవారం ఉదయం తన వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లింది. ప్రస్తుత ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో, పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చేసరికి ఆమె తీవ్ర అస్వస్థతకు గురైంది. విపరీతమైన నీరసం, వడదెబ్బ లక్షణాలతో బాధపడుతూ ఆమె ఇంట్లోనే కన్నుమూసింది. కష్టపడి పనిచేసే పోచక్క వడదెబ్బకు బలికావడంతో నిమ్మగూడెం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. మృతురాలి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అధికారులు స్పందించి వడదెబ్బతో మరణించిన మహిళా రైతు కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## వడదెబ్బతో వ్యక్తి మృతి



బయ్యారం, జూన్1, ప్రభాతవార్త:

బయ్యారం గ్రామపంచాయతీ 7వ వార్డు సభ్యురాలు సరిత తండ్రి బచ్చలి వెంకన్న(50) సోమవారం వడదెబ్బతో మృతిచెందారు. వెంకన్న భౌతికకాయాన్ని బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వర్‌రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు సరోజన, ఉమాదేవి, పెద్దినేనా శాంత, సునిత, భద్రయ్య, తాటి జనార్ధన్, నారాయణ, మల్లయ్య, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, భవాని, తుపాకుల సతీష్, ఉప్పలరెడ్డి, సోమిరెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జడ మల్లయ్య పోరాటం స్ఫూర్తిదాయకం



గార్ల, జూన్1, ప్రభాతవార్త:

సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి మండల నాయకులు జడ మల్లయ్య పేద ప్రజల కోసం చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమని న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. సోమవారం డివిజన్ నాయకులు సి.హెచ్ గణేష్ అధ్యక్షతన గోపాలపురంలో జరిగిన జడ మల్లయ్య 14వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం జడ మల్లయ్య పేదల కోసం చేసిన పోరాటాలు, ఆలోచనా విధానాలను కొనియాడారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ముందుగా గ్రామంలో ప్రదర్శన నిర్వహించగా మల్లయ్య స్థూపంపై సీనియర్ నాయకులు జంగాల పెంటయ్య ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ సత్యనారాయణ, సీతారామయ్య, సక్రు, వీరభద్రం, రవి, ఐలమ్మ, వేణు, జస్వంత్, గురవయ్య, లింగయ్య, మాధవరావు, వెంకన్న, బజారయ్య, రాందాస్, భద్రాజి, రామకృష్ణ, మంగిలాల్, భద్రయ్య, నాగరాజు, సత్యవతి, సుశీల, శోభ, సుగుణ, మధు, జనార్ధన్, రవి, పుల్లయ్య, కొండలరావు, శ్రీశైలం, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్‌కు ఎంపికైన గిరిజన యువకుడు చరణ్

గార్ల, జూన్1, ప్రభాతవార్త:



మండలంలోని మర్రిగూడెం పంచాయతీ రాజ్యాతండాకు చెందిన ధరావత్ రమేష్- సరోజ దంపతుల కుమారుడు ధరావత్ చరణ్ అగ్నివీర్ ఫలితాల్లో సత్తాచాటి భారతసైన్యంలో అగ్నివీర్ ఉద్యోగానికి ఎంపికైయ్యాడు. అతని ఎంపిక పట్ల ఎంఈవో వీరభద్రరావు, ఎస్సై సాయికుమార్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్‌లు భూక్య రాంసింగ్, పార్వతిహతిరాంనాయక్, గంగావత్ రాంసింగ్, మాజీ జెడ్పీటీసి ఝాన్సీలక్ష్మి, వెంకటరెడ్డి, రమేష్, వెంకట్‌లాల్, శ్రీనివాస్‌లు అభినందనలు తెలిపారు.

# ప్రకృతి పరిరక్షణతోనే సుస్థిర అభివృద్ధి

## జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,జూన్ 1:** ప్రకృతి పరిరక్షణే ప్రగతి ప్రణాళిక ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి ప్రకృతిని కాపాడేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పిలుపునిచ్చారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాల నిర్వహణ, పర్యావరణ అటవీ శాఖ కార్యక్రమాల ప్రారంభం, సమీక్షకు సంబంధించి జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. వన మహోత్సవం ద్వారా ప్రజల్లో ప్రకృతి సంరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు,విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, యువత,ప్రజలు వన మహోత్సవ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా మాట్లాడుతూ, వన మహోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సులు, ఒకే వినియోగ ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు, సైకిల్ ర్యాలీలు, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఇన్‌ఛార్జి ఆర్డీఓ ప్రతాప్, జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

## జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.

## ప్రజావాణి అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ హేమంత్ సహదేవరావు ఆదేశం.





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, జూన్ 1:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 100 దరఖాస్తులు అందాయి. వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించినవి 25, పెన్షన్ల కోసం 37, ఇతర శాఖలకు సంబంధించినవి 38 ఉన్నాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.ప్రజావాణిలో అందిన దరఖాస్తులపై నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ పరిష్కార ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి వినతిని పారదర్శకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు, ఇన్‌ఛార్జి ఆర్డీఓ ప్రతాప్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటీడీఏ ఏపీవో నాగోరావుకు ఘన వీడ్కోలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త** గిరిజన సంక్షేమ శాఖ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఏటూరునాగారం అదనపు ప్రాజెక్టు అధికారి (ఏపీవో) నాగోరావు ఉద్యోగ పదవీ విరమణ పొందిన సందర్భంగా సోమవారం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి నాగోరావును శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యోగ జీవితంలో అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పీవో మాట్లాడుతూ, నాగోరావు తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో గిరిజనుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేశారని అన్నారు. శాఖ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి సేవలందిస్తూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, గిరిజన నాయకులు, పాల్గొన్నారు.



# మెద్దులగూడెంలో విషాదం

## : సమ్మయ్య కుటుంబానికి తుడుందెబ్బ భరోసా



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర గ్రామపంచాయతీ పరిధిలోని మెద్దుల గూడెం గ్రామానికి చెందిన సూరబాక సమ్మయ్య65" సం గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడు ఇర్ప విజయ తండ్రి. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న తుడుందెబ్బ జాతీయ అధ్యక్షుడు వట్టం ఉపేందర్ సోమవారం మృతుడి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుమార్తె ఇర్ప విజయతో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో తుడుందెబ్బ సంఘం మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర నాయకులు చింత క్రిష్ణ, పూనెం బాలకృష్ణ, వట్టం కన్నయ్య, జిల్లా నాయకులు ఈక జగ్గారావు, వట్టం సురేష్, వాసం శ్రావణ్, మండల అధ్యక్షుడు గొంది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# తెలంగాణ అవతరణ వేడుకలకు ముస్తాబైన ములుగు

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,జూన్ 1:**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జూన్ 2న జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు.మంగళవారం నిర్వహించే వేడుకలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉదయం 8 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించి, వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వేడుకల నిర్వహణకు సంబంధించి వేదిక, కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, పార్కింగ్ తదితర అంశాలపై సంబంధిత శాఖలు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు సౌకర్యవంతంగా కార్యక్రమంలో పాల్గొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి, సంక్షేమ ఫలితాలను ప్రజలకు చాటిచెప్పేలా వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# రామప్పలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణి



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ;;** మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రముఖ శైవ క్షేత్రం అయిన రామప్ప దేవాలయంలో సరస్వతి పుష్కర భక్తులకు సోమవారం ఉచిత మజ్జిగ పంపిణీనీ ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు వెల్తున్న భక్తులు తిరుగు ప్రయాణంలో రామప్ప ను సందర్శించే భక్తులకు విజయవాడ పట్టాణానికి చెందిన పెనుమాత్స శ్యామ్ ప్రసాద్ యశోద లక్ష్మి దంపతులు పుష్కరాల ముగింపు రోజున మజ్జిగ పంపిణి చేయడం అబినందనీయమని అన్నారు. ఈ పన్నెండు రోజులు పాటు రామప్పను సందర్శించిన భక్తులకు అన్ని సౌకర్యాలు దేవాదాయ శాఖ తరపున కల్పించామని, ఈ సందర్బంగా పన్నెండు రోజుల పాటు చల్లటి మంచినీటిని భక్తులకు అందించిన గంగిశెట్టి శ్రీనివాస్, మజ్జిగ అందించిన ఏడుకొండలు దుర్గ శ్రీలక్ష్మి, శ్యామ్ ప్రసాద్ యశోదలక్ష్మి దంపతులకు, స్వామి వారి ఆలంకరణకు గజమాలలు అందించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ భగవాన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్, ఆలయ సిబ్బంది సంతోష్, దామోదర్, రత్న కుమారి, ప్రసాద్, , టూరిస్ట్ గైడ్ విజయ్ కుమార్, వెంకటేష్, టూరిస్ట్ పోలిసులు శ్రీనివాస్, అరుణ్, పురావస్తు శాఖ, గార్డెన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీ సమగ్ర అభివృద్ధికి ఐటిడిఏ వ్యవస్థను బలోపేతం చేయాలి

**- తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు వట్టం ఉపేందర్**
**ఆదివాసీ అభివృద్ధికి 29 శాఖల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి**
**ఐటిడిఏ పాలక మండలి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలి**
**- తుడుం దెబ్బ డిమాండ్**





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త** ఆదివాసీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ఐటిడిఏ పరిధిలో పనిచేస్తున్న 29 ప్రభుత్వ శాఖలను మరింత బలోపేతం చేస్తూ, గిరిజన గూడాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని తుడుందెబ్బ డిమాండ్ చేస్తున్నారు.ఆదివాసీల సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు వట్టం ఉపేందర్ డిమాండ్ చేశారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కలిసి వినతిపత్రం అందజేసారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న అన్ని ప్రభుత్వ శాఖలు ఐటిడిఏ సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో సమన్వయంతో పనిచేస్తూ గిరిజనుల విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, రహదారులు, భూమి హక్కులు, వ్యవసాయం వంటి రంగాల్లో వేగవంతమైన అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించాల్సిన ఐటిడిఏ పాలక మండలి సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి, గిరిజన ప్రాంతాల సమస్యలపై సమీక్ష జరిపి పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమానికి కేటాయిస్తున్న నిధులు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో వినియోగమయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రమణాల లక్ష్మయ్య, పొడెం కృష్ణప్రసాద్, వట్టం జనార్దన్, చింత కృష్ణ, వట్టం కన్నయ్య, పూనెం బాలకృష్ణ, చందా మహేష్, పొడెం నర్సింగరావు, వట్టం సురేష్, ఈక జగ్గరావు, తాటి నీలాద్రి, గొంది కిరణ్, ఆలం రాంబాబు, కోరం సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పసర పోలీసుల సాంకేతిక చొరవ

**సి. ఈ. ఐ. ఆర్. ద్వారా ఫోన్ రికవరీ, బాధితునికి అప్పగింత**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** సోమవారం నల్లబెల్లి గ్రామానికి చెందిన కె. శ్యామ్ ప్రసాద్ మండల పరిధిలో గత కొన్ని రోజుల క్రితం,తన విలువైన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకుని తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. వెంటనే పసర పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశాడు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి, ఫోన్ ఐ. ఎం.ఈ ఐ. నంబర్ ఆధారంగా ట్రాకింగ్ ప్రారంభించారు. నిరంతర పర్యవేక్షణతో పోగొట్టుకున్న ఫోన్ ఆచూకీని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పసర పోలీస్ స్టేషన్‌లో ఫోన్‌ను బాధితుడు శ్యామ్ ప్రసాద్‌కుపసర రెండవ ఎస్ ఐ ఎర్రయ్య చేతుల మీదుగా అధికారికంగా అప్పగించారు. ఫోన్ అందుకున్న బాధితుడు పోలీసుల సత్వర స్పందనకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ " మండల ప్రజలు తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా, లేదా దొంగతనానికి గురైనా, వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. సి.ఈ.ఐ. ఆర్. పోర్టల్ ద్వారా ఐ.ఎం.ఈ. ఐ. బ్లాక్ చేసి ఫోన్‌ను ట్రాక్ చేసే అవకాశం ఉంది. సాంకేతికతను వినియోగించి ప్రజల ఆస్తిని కాపాడటం మా బాధ్యత... ఫోన్ కొన్న వెంటనే బిల్లు, ఐ ఎం ఈ ఐ. నంబర్ భద్రంగా ఉంచుకోవాలి" అని సూచించారు. ప్రజలకు పోలీసుల సూచన:ఫోన్ పోగొట్టుకున్న వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని,సి. ఈ. ఐ. ఆర్. పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవాలని, ఫోన్ బాక్స్ పై ఉండే ఐ. ఎం. ఈ. ఐ. నంబర్, కొనుగోలు బిల్లు తప్పనిసరిగా దాచుకోవాలని, పసర ఎస్సై తాజుద్దీన్ మరీ మరీ ప్రజలను కోరారు. సాంకేతిక పరిజ్ఞానంతో పసర పోలీసులు చూపిన చొరవను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

# వెంకటాపురం మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బొగ్గ నారాయణ

వెంకటాపురం ప్రభాతవార్త



ములుగు జిల్లా వెంకటాపురం మండలకేంద్రం లోని నూతన మండల పంచాయతీ అధికారిగా బొగ్గ నారాయణ విధుల్లో చేరారు. బొగ్గ నారాయణ, గత పంచాయతీ ఎన్నికల్లో భద్రాచలం మండలంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి( ఫ్యాక్ ) గా బాధ్యతలు నిర్వహించి ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించారు. సాధారణ బదిలో మల్టి జోన్ 1 పరిధిలో వెంకటాపురం మండలానికి నూతన మండల పంచాయతీ అధికారిగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎంపివో బొగ్గ నారాయణ మాట్లాడుతూ.. మండల స్థాయి అధికారులతో, ప్రజా ప్రతినిధులతో సమన్వయం తో పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో త్రాగు నీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల అమలు, కూలీల వేతనాలు సకాలంలో చెల్లింపు, తదితర అంశాలపైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా చేరవేయడానికి కట్టుబడి ఉంటానని తెలిపారు.

# వృత్తి విద్య నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను యువత సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభుత్వ ఆర్ ఐ టి ఐ ఏటీసీ ప్రవేశాల అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి**



**ప్రభాతవార్త ఏటూరునాగారం జూన్ 1:** వృత్తివిద్య , నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను యువత సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వాత్సల్ టోప్పో, ఐఏఎస్ అన్నారు .స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ ఆర్ ఐ టి ఐ మరియు ఏటీసీ ప్రవేశాల అవగాహన పోస్టర్లను సోమవారం పివో ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఉపాధి మరియు కెరియర్ అవకాశాలు పొందేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. జగన్మోహన్ రెడ్డి , ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీ బి. యాదగిరి, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీ వి. మువీన్ కుమార్ , సీనియర్ అసిస్టెంట్ శ్రీ బి. విక్రమ్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

# నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బొగ్గుల పుష్పవతి

వెంకటాపురం ప్రభాతవార్త



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాత్రపురం గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్ బొగ్గుల పుష్పావతి పాల్గొన్నారు. పాత్రపురం గ్రామంలో గౌరరపు నాగమణి, కాలేష్ దంపతుల నూతన గృహని సర్పంచ్ బొగ్గుల పుష్పవతి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదలను దృష్టిలో పెట్టుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుంది అని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి నక్క శిరీష, వార్డ్ నెంబర్స్ తాటి నాగమణి, రేవతి, పొరిశెట్టి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# షైన్ స్టూడియో బ్యానర్‌పై సినిమా చిత్రీకరణ

**రామప్పలో క్లాప్ కొట్టి ప్రారంభించిన మంత్రి సీతక్క తనయుడు సూర్య**
**రామలింగేశ్వర స్వామికి సినిమా యూనిట్ బృందం ప్రత్యేక పూజలు**

**వెంకటాపూర్ రామప్ప ప్రభాతవార్త ::** షైన్ స్టూడియో బ్యానర్ పై రూపొందుతున్న "ప్రొడక్షన్ నెం.2 సినిమాను ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవ క్షేత్రం అయిన రామప్ప దేవాలయంలో సోమవారం మంత్రి సీతక్క తనయుడు సూర్య, రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ లు ముఖ్యఅతిథులుగా హాజరై క్లాప్ కొట్టి సినిమా షూటింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ములుగు జిల్లా ప్రాంతంలో షైన్ స్టూడియోస్ బ్యానర్ పై సినిమాను చిత్రీకరించడం అభినందనీయమని అన్నారు. ములుగు జిల్లా ప్రాంతంలో పుణ్య, పర్యాటక ప్రాంతాలు అనేకం ఉన్నాయని, సమాజానికి చక్కటి సందేశాన్నిచ్చే సినిమాను ములుగు జిల్లా ప్రాంతంలో తీయడం సంతోషించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. అనంతరం వారు సినిమా యూనిట్ బృందంతో కలిసి రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు చిత్ర యూనిట్ సభ్యులతో పాటు అతిథులకు స్వామివారి ఆశీర్వచనాలను,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు, ప్రొడ్యూసర్ వేణు యాదవ్, హీరో అజయ్, మూవీ డైరెక్టర్ నేరెళ్ల దేవేందర్, కో డైరెక్టర్ ఆర్య అరవింద్, లిరిక్స్ రైటర్ రాజ్ కుమార్, మూవీ ఎడిటర్ యూనిక్, డిఓపి తరుణ్, అసిస్టెంట్ డైరెక్టర్ లోకేష్, ప్రొడక్షన్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గౌతమ్, సిద్దు, రఘు, రాహుల్, రఘుపతి, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**జూన్ 01, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్:**

సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో టి జి ఎస్ ఆర్ టి సి మహబూబ్ నగర్ రీజియన్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం తిరుపతి ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ రీజినల్ మేనేజర్ పి. సంతోష్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన కమిటీని పరిచయం చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి మహబూబ్ నగర్ రీజినల్ నూతన కమిటీని రాష్ట్ర కమిటీ సమక్షంలో పరిచయం చేయడం జరిగింది. నూతన కమిటీలో రీజినల్ సెక్రెటరీ పెద్దాపురం రాధాకృష్ణ మహారాజ్ , రీజినల్ అధ్యక్షులు వెన్నుపోతుల వెంకటేశ్వర్లు , గౌరవ అధ్యక్షులుగా ఈ. యాదయ్య , రీజినల్ చైర్మన్ ఎదిరే నరసింహులు , వర్కింగ్ ప్రెసిడెంట్ రంజా నాయక్ , కోశాధికారి సురేష్ , రీజనల్ మహిళా ఉపాధ్యక్షురాలు కళమ్మ ,రామలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు ,నారాయణ, లక్ష్మణ్ నాయక్, ప్రచార కార్యదర్శి



రవికుమార్, సహాయ కార్యదర్శి చిన్నయ్య ,మల్లేష్, క్రిష్టయ్య, సుదర్శన్ , సాంస్కృతిక కార్యదర్శి రమేష్, సలహాదారులు స్వామి , రాంజీ నాయక్ , లీగల్ అడ్వైజర్ జి తిరుమలయ్య లతో పాటు కె బిక్షపతి , ఎం నరసింహులు ను రీజినల్ మేనేజర్ కి పరిచయం చేయడం జరిగింది అని అన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి పాకాల ప్రభాకర్ మాట్లాడుతూ టీజీ ఆర్టీసీలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2409/90 ( మెర్జ్ 1068/13) గత 36 సంవత్సరాల నుండి హక్కుల కొరకు పాటుపడుతున్న ఏకైక సంఘం అని తెలియడం జరిగింది అని అన్నారు. గడ్డం తిరుపతి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ టీజీఎస్ ఆర్ టి సి లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు సుమారుగా 13000 మంది ఉద్యోగుల ప్రయోజనాలను గత 36 సంవత్సరాలు నుండి కాపాడుతూ అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని, ఇకముందు కూడా అసోసియేషన్ ఉద్యోగుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు.




## పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచుల ఆందోళన

**.నడికూడ జూన్ 01(ప్రభత వార్త):**



మాజీ సర్పంచ్ ల ఫోరమ్ ఆధ్వర్యంలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచుల ఆందోళన.. సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి హైదరాబాద్‌లో మాజీ సర్పంచులు ఆందోళనకు దిగారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన గ్రామాభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆందోళన నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని పర్యవేక్షించారు. మాజీ సర్పంచుల నిరసనతో సీఎం క్యాంపు కార్యాలయం పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇట్టి నేపథ్యంలో సర్పంచులు అందరినీ అరెస్టు చేసి మధురానగర్ పోలీస్ స్టేషన్ కి తరలించారు ఇందులో పాల్గొన్నవారు నడికుడా సర్పంచి ఊర రవీందర్ రావు రాయపర్తి సర్పంచ్ రావుల రాజిరెడ్డి ముస్తాల పెల్లి సర్పంచ్ బొట్ల రవి పాల్గొన్నారు.

## బిఆర్ ఎస్ హయాంలో ఆసరా

**కాంగ్రెస్ పాలనలో అభయహస్తం!! కొత్త పింఛన్ ల కోసం నిరీక్ష నమ్మించి నిండా ముంచుదేనా ?**

**( పరకాల ప్రభాత వార్త )**

గతంలో 60 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులకు, తదితర అర్హులకు పింఛన్ సదుపాయం అప్పటి పాలకులు కల్పించారు. అది ప్రస్తుతకాలం నాటికి కొనసాగుతూ వస్తోంది. అలాంటి పాలనా కాలంలో పాలకులు మారినప్పుడల్లా కొత్త పథకాలకు రూపకల్పన కూడా జరుగుతూ వస్తోంది. అలాంటిది బిఆర్ఎస్ పాలనలో రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 60 ఏళ్ల వయస్సు పరిమితిని తగ్గించి 57 సంవత్సరాలకే పింఛన్ అని దరఖాస్తులు చేసుకోవాలని ప్రగల్బాల ప్రకటన చేసింది. దాంతో అర్హులైన 57 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు సమర్పణకు పూనుకోగా ఒక్కొక్కరు మూడు సెట్లు దరఖాస్తులని నిబంధన ఖర్చును వెనుకాడకుండా మూడు సెట్లతో దరఖాస్తులు సమర్పించారు. తీసుకోవడం వరకే మాత్రమే తంతు ముగిసింది. ఆ తర్వాత ఎన్నికల్లో ఉనికిని కోల్పోయిందని పరకాల ప్రాంత వాసులు విమర్శిస్తున్నారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికి అభయహస్తం పథకం కింద వృద్ధులకు, ఇతరులకు పింఛన్ లు మంజూరు చేస్తామని ప్రజాపాలనలో దరఖాస్తులు సేకరించింది వారిలో ఎక్కువశాతం బాధితులు నిరుద్యోగులే ఉండడం గమనార్హం. రెండున్నర ఏళ్ళు కావస్తున్న కొత్త పింఛన్ ల ఊసే లేకుండా పోయింది.అర్హులైన నిరుపేదలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆసరా పింఛన్ లు అందక పోవడంతో నిరుద్యోగ ఉద్యోగులైన వృద్ధులు, యువత దానిని సహించలేకపోయారు.సరైన సమాధానంతో బదులు ఇచ్చారని నాడు అందరూ అనుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ప్రచార కార్యక్రమంలో నిరుద్యోగ భృతి, వృద్ధాప్య పింఛన్. పింఛన్ లు కూడా అందిస్తామని హామీల వర్షంతో అర్హులందరూ తడిసి ముద్దయ్యారు. తడిసిన ఒళ్ళుతో వెళ్లి ఏకపక్షంగా ఓట్లు గుద్దేశారు. ఒడ్డు దాటే దాకా ఓడ మల్లన్న ఒడ్డు దాటాకా బోడ మల్లన్నా అన్నచందంగా కొత్త పింఛన్ దారుల పరిస్థితి నెలకొందని పలువురు రాజకీయ విజ్ఞులు అభిప్రాయాలు వ్యక్తం చేయడం గమనార్హం. పింఛన్ కోసం మరో ప్రభుత్వ పాలన దాకా నిరీక్షించాల్సిందేనా? అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా మహిపాల్ రెడ్డి

**పరకాల జూన్ 1 (ప్రభాత వార్త )**



పరకాల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా టీ. మహిపాల్ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. గతంలో కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తించిన సంపత్ కుమార్ పదవి విరమణ చేసిన నేపథ్యంలో మహిపాల్ రెడ్డి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కళాశాల ప్రవేశాలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కరాటే లో విద్యార్థులకు బెల్ట్ ల ప్రధానం

**పరకాల జూన్ 1 (ప్రభాత వార్త )**

క్రియేటివ్ కరాటే ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో బెల్ట్ అవార్డు కార్యక్రమం నిర్వహించారు. క్రియేటివ్ కరాటే క్లబ్ వ్యవస్థాపకులు మాడ సంపత్ బ్లాక్ బెల్ట్ 7 వ డాన్, వరల్డ్ ఫునాకోషి కోషి షోటోఖాన్ కరాటే తెలంగాణ చీఫ్ ఊరుగొండ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేటింగ్ టెస్ట్ నిర్వహించారు. బెల్ట్ టెస్టులో అత్యంత ప్రతిభ కనబరిచిన బి స్టాన్లీ బ్లాక్ బెల్ట్ సాధించాడు. అదేవిధంగా మెరూన్ బెల్ట్ సాధించిన వారిలో లక్కం మనితేజ్, అభినవ్ చంద్ర మెరూన్ బెల్ట్ సాధించగా, జి.శ్రీహన్ ,ఎస్.అస్మిక, పృధ్వి , విజయ్, ఎం.శ్రీహనిత్ ,లక్ష్మీతేజ శ్రేష్ఠ లు బ్లూ బెల్ట్స్ సాధించగా హస్విక్ ,యశ్వంత్, శ్రీ ప్రియన్స్ ,హర్షవర్ధన్ లు గ్రీన్ బెల్ట్ సాధించారు . పి దేవేంద్ర, హర్షవర్ధన్ ,బండారి అగ్రజ్, కార్తీక్, మన్విక్, సిద్ధార్థ ,సుధామల్ల ఆహార శ్రీ లు ఆరెంజ్ బెల్ట్స్ సాధించగా. జయవర్ధన్, హిమానిష్ వర్ధన్, సితార, వెంకటేష్ ,విహాన్ పటేల్, ఎండి ముజీబ్ అష్రాఫ్, హానిక ఎల్లో బెల్ట్స్ సాధించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సీనియర్ కరాటే మాస్టర్ పాయం సురేష్ ,తహసీల్దార్ మేకల రాజ్ ప్రకాష్, డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ షఫీ సర్కార్, మహమ్మద్ జహీద్, బొట్ల స్వామి, మాడ స్విగ్దేష్, విశ్వ ప్రణీత్, బండి సాయి చరణ్, సాయి తేజ్, మేకల ప్రత్యూష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో చిన్న గుడ్డు.. పెద్ద మోసం

**అధికారుల పర్యవేక్షణ కరువు**

**ఆత్మకూరు, ప్రభాత వార్త జూన్ 1:**

గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందిస్తోంది. అయితే మండలంలోని నీరుకుళ్లతో పాటు పలు గ్రామాల అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న కోడిగుడ్ల పరిమాణంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పోషకాహారంలో భాగంగా అందిస్తున్న గుడ్లు చాలా చిన్న సైజులో ఉండటంతో లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "ఇంత చిన్న గుడ్లు ఇస్తే మాకు పోషకాహారం ఎలా అందుతుంది?" అంటూ పలువురు గర్భిణులు, బాలింతలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నాణ్యమైన పోషకాహారం అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అందుతున్న గుడ్లు ప్రమాణాలకు అనుగుణంగా లేవని వారు ఆరోపిస్తున్నారు.అధికారుల పర్యవేక్షణ కరువుఅంగన్వాడీ కేంద్రాలకు గుడ్ల సరఫరా కోసం నెలనెలా లక్షల రూపాయలు చెల్లింపులు జరుగుతున్నప్పటికీ, సరఫరా అవుతున్న గుడ్ల నాణ్యత, బరువుపై సరైన పర్యవేక్షణ లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఐసీడీఎస్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి నెలకొన్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గుడ్ల నాణ్యత, బరువును వెంటనే తనిఖీ చేసి ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో నిర్ధారించాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా పవన్ బాధ్యతలు

**పరకాల జూన్ 1 (ప్రభాత వార్త )**

పరకాల మున్సిపాలిటీ నూతన మున్సిపల్ కమిషనర్‌గా పోతరాజు పవన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పరకాల



మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన అంజయ్య ఆసిఫాబాద్ కు బదిలీ అయ్యారు. నూతన కమిషనర్ పోతరాజు పవన్ బాధ్యతలు చేపట్టడంతో పరకాల మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు మరింత వేగంగా, సమర్థవంతంగా జరుగుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది పవన్ కు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ రంజిత్, జెఏఓ హర్షద్ జూనియర్ అసిస్టెంట్ గంజి వెంకట్ రెడ్డి, జూనియర్ అకౌంటెంట్ చందా అంజి,సిస్టం మేనేజర్ అట్లా సతీష్,కిషోర్,బిల్ కలెక్టర్ శ్రీనివాస్, మానస, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గ డివిజన్లకు ఇంచార్జుల నియామకం

**జూన్ 01, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పలు డివిజన్లకు నూతన ఇంచార్జులను నియమించినట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరడంతో పాటు ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ప్రతి డివిజన్‌కు ప్రత్యేక ఇంచార్జులను నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియమితులైన ఇంచార్జులు తమ పరిధిలోని ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రజల మధ్య సమన్వయం పెంపొందించడంలో ఇంచార్జులు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా 4వ డివిజన్‌కు తుడి చందర్ , 5వ డివిజన్‌కు కుర వెంకట్, 6వ డివిజన్‌కు నాయిని అమరేందర్ రెడ్డి, 7వ డివిజన్‌కు ఆనంద్, 8వ డివిజన్‌కు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, 9వ డివిజన్‌కు అలువాల కార్తీక్, 10వ డివిజన్‌కు సమీ, 11వ డివిజన్‌కు బోడ అన్నాయ్ , 29వ డివిజన్‌కు అశోక్ రావు, 30వ డివిజన్‌కు జగన్ మోహన్ రెడ్డి, 31వ డివిజన్‌కు బత్తిని శ్రీనివాస్ రావు, 47వ డివిజన్‌కు విష్ణువర్ధన్ రెడ్డి , 49వ డివిజన్‌కు డాక్టర్ శ్రవణ్ , 50వ డివిజన్‌కు కొటిల్ రెడ్డి, 51వ డివిజన్‌కు గొట్టుముక్కల రమణ రెడ్డి, 53వ డివిజన్‌కు మార్క విజయ్ గౌడ్ , 54వ డివిజన్‌కు తాడిశెట్టి విద్యాసాగర్, 57వ డివిజన్‌కు ఈ.వీ శ్రీనివాస్ రావు , 58వ డివిజన్‌కు శ్రవణ్ , 59వ డివిజన్‌కు వరద రాజేశ్వర్ రావు, 60వ డివిజన్‌కు పెరుమాండ్ల రామకృష్ణ , 61వ డివిజన్‌కు తోట రాజ్‌కుమార్ , 62వ డివిజన్‌కు తోటం రవీందర్, 63వ డివిజన్‌కు అజీజ్ ఖాన్ గారులను నియమించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజలకు మరింత చెరువుగా ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి ఇన్చార్జులు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

# జిల్లాస్థాయి ప్రజావాణి దరఖాస్తులు 173

**ప్రజల సౌకర్యార్థం స్థానిక స్థాయిలో**

**ప్రజావారి నిర్వహణ**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జూన్ 1 ప్రభాతవార్త**



వరంగల్ జిల్లాస్థాయి ప్రజావాణిలో మొత్తం 173 దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నుండి 140 దరఖాస్తులు రాగా, డివిజన్ స్థాయిలలో వరంగల్ 22, నర్సంపేట 11, దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై.వి. గణేష్, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ ఓ విజయ లక్ష్మి, డి.ఆర్.డి ఓ నాగ పద్మజ, డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, తదితర అధికారులు పాల్గొని వినతి పత్రాలను స్వీకరించారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులు రెవెన్యూ 70 హౌసింగ్ 14, మున్సిపాలిటీ 32 రాగా, మిగతా శాఖలకు సంబంధించి 57 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ వాటిని సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా స్థాయి తో పాటు డివిజన్ స్థాయి ప్రజావాణికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ప్రజలు వారి సమస్యలను వారి పరిధిలోని ఆర్డీవో కార్యాలయాలల్లో దరఖాస్తులు సమర్పించి సమస్యలు పరిష్కరించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవడం కహర్షం వ్యక్తం చేశారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో నడుచుకోవాలి

**పదేళ్ల సత్ప్రవర్తనతో మెలిగితే రౌడీషీట్ తొలిగిపోతోంది**

**హసన్ పర్తి ఇన్స్పెక్టర్ మహేందర్ కౌన్సెలింగ్**

**వరంగల్ క్రైం జూన్ 1 ప్రభాతవార్త**



నేరాలకు దూరంగా ఉంటేనే రౌడీషీటర్లకు సమాజంలో గుర్తింపు ఉంటుందని హసన్ పర్తి ఇన్స్పెక్టర్ మహేందర్ హెచ్చరించారు. నగర సిపి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు పదేళ్ళు ఎలాంటి నేరాల జోలికి పోకుండా మంచి ప్రవర్తనతో ఉంటే కేసులు ఎత్తివేస్తామని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రౌడీషీటర్ల కదలికలపై పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని అన్నారు. నేర ప్రవృత్తి విడనాడితే పిల్లల చదువులకు, ప్రభుత్వ పథకాలకు పోలీసుల పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఇకపై నేరాలకు పాల్పడబోమని పోలీసుల ఎదుట 18 మంది రౌడీషీటర్లతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిల్వ ఉంచిన గుట్కా పట్టివేత

**వరంగల్ క్రైం జూన్ 1 ప్రభాతవార్త**

కమిషనరేట్ పరిధిలో గుట్కా అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం మోపుతున్నారు. సోమవారం సుబేధారి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలసముద్రం, టైలర్ స్ట్రీట్ ప్రాంతాల్లో ఏకకాలంలో పోలీసుల మెరుపు దాడులు నిర్వహించారు. కిరాణా దుకాణాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 75 వేల విలువైన గుట్కాలను సుబేధారి ఇన్స్పెక్టర్ రంజిత్ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. బాలసముద్రంలో ఆకుల శ్రీనివాస్ దుకాణంలో ర23 వేల గుట్కాలను, టైలర్ స్ట్రీట్ లోని మహాదేవ్ జనరల్ స్టోర్ లో 52 వేల గుట్కాలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## ధరలను నియంత్రించడంలో పాలకులు విఫలం

**వరంగల్ సిటి జూన్1 ప్రభాతవార్త**



ధరలను నియంత్రించడంలో పాలకులు విఫలం చెందారని,వారి నిరక్ష్య వైఖరినీ ఎండగట్టాలని ఏం సిపిఐ యు పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.సోమవారం వరంగల్ మండల తహసిల్దార్ శ్రీకాంత్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక పేద మధ్య తరగతి ప్రజలపై భారీ ఆర్థిక భారాన్ని మోపుతుందని అన్నారు.ధరలు పెరగడం మూలంగా కార్పొరేట్ శక్తులు పెట్టుబడిదారులు బడా వ్యాపారవేత్తలు సంపన్నులు గా మారుతున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల్ని మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను అరికట్టి పేదలను ఆదుకోవాలని కార్మిక వ్యతిరేకమైన కొత్త జీవోలను రద్దుచేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సలీం,జన్ను రమేష్, కుమారస్వామి,మొగిలి, బాలయ్య,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసిన ఉద్యోగి అందరి అభిమానం పొందగలడు

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 1 ప్రభాతవార్త :**

నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహించిన ఉద్యోగి అందరి అభిమానాన్ని పొందగలడు” అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో మే 31న ఉద్యోగవిరమణ చేసిన వైస్‌ఛాన్సలర్ లాడ్జ్ కార్యాలయ సబ్‌ఆర్డినేట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్‌కు ఏర్పాటుచేసిన వీడ్కోలు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అధ్యక్షత వహించారు.ఈసందర్భంగా వైస్‌ఛాన్సలర్ మాట్లాడుతూ ఉద్యోగవిరమణ అనంతరంకూడా సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా ఉద్యోగులు తమవ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ప్రస్తుతం విధుల్లో ఉన్న ఉద్యోగులు తమపనిపట్ల నిబద్ధత, క్రమశిక్షణ, విధేయతను అలవర్చుకోవాలని కోరారు. అనంతరం మహమ్మద్ రాజ్‌మహమ్మద్ ఆయన సతీమణిని శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, ఆహ్వానితులు పాల్గొన్నారు.

**వరంగల్ వార్త**

## హార్జ్య తండాలో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**గీసుగొండ ప్రభాతవార్త.**



గీసుగొండ మండల పరిధిలోని హార్జ్య తండా గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ అంగోత్ వీరయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెన్న కృష్ణవేణి, మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్‌లతో కలిసి నూతన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని పేద కుటుంబాలకు గూడు కల్పించాలనే ఆశయంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం కింద ఇల్లు పూర్తి చేసుకోవడం పట్ల అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఇల్లు ప్రారంభించిన అనంతరం గృహ యజమానులు అంగోత్ వసంత శంకర్ దంపతులను సర్పంచ్ వీరయ్య అధికారులు శాలువాతో సన్మానించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. సర్పంచ్అంగోత్ వీరయ్య, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) వినోద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శాంత, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

**రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్**

**వరంగల్ సిటి జూన్1 ప్రభాతవార్త**

తాపీ మేస్త్రీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని బిఎన్అర్ కెఎస్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ జిల్లా ఇంఛార్జి వేములకొండ సంపత్ పిలుపునిచ్చారు. హన్మకొండ లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై కార్మికుల ఐక్యత,వారి సమస్యలపై పలు విషయాలను మాట్లాడారు.భవన నిర్మాణ రంగాల్లో పని చేసే కార్మికుల సంక్షేమం కోసం,వారి హక్కుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తో పోరాడాల్సిన కార్మికులు, నేడు తోటి కార్మికుల తోనే పోరాటం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని సంపత్ వాపోయారు.నిర్మాణ రంగంలో పది శాతం ఉండే సెంట్రింగ్ వాళ్ళు తాపీ మేస్త్రీ లను అవమానపరుచడం సిగ్గుచేటు అన్నారు.ఈ విషయం పై బిఎన్అర్ కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న ఆద్వర్యం లో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ లో నిర్వహిస్తున్న ఆత్మగౌరవ సభ లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.సభ యొక్క ముఖ్య ఉద్దేశ్యం సెంట్రింగ్ మేస్త్రీ లు తాపీ మేస్త్రీల కు క్షేపణ ను కోరుతూ సభను నిర్వహిస్తున్నామని అన్నారు.ఇలా చిల్లర మాటలు కాకుండా కార్మికుల కోసం పోరాటం చేస్తే సంతోషం వ్యక్తం చేసేవారమని అన్నారు.కాని అవమానపరిచే విదంగా మాట్లాడం తో ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ సందర్భంగా కార్మికులు ఏకతాటి పై ఉండి పోరాటం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు మహ్మద్ అజిముద్ధిన్, సదన్ రావు,వెంకన్న తదితర కార్మికులు పాల్గొన్నారు.



# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లుపూర్తి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవవేడుకలకు అన్నిఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లాకలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. ఈనెల 2వ తేదీ మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను



డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి జిల్లాకలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీఒక్కరికి తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం, వేదిక, అతిథుల కూర్చునే



ఏర్పాట్లు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధం, భద్రత, తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పర్యవేక్షించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని మౌళికసదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, వేడుకలు విజయవంతం అయ్యేలా కృషిచేయాలని కలెక్టర్ స్పష్టంచేశారు.

**- ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత..:**

జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశహాల్లో అదనపు కలెక్టర్ బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సోమవారం జరిగిన ప్రజావాణిలో ఆర్జీదారుల నుండి మొత్తం 495దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా వారి సమస్యలను తెలుసుకుంటూ, వారి ఆర్జీలపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు తెలియజేస్తూ సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈవో రంగారావు, పీడీ హౌజింగ్ మాత్రునాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవికిరణ్, వివిధ శాఖలకుచెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్ రెండోద్వారాన్ని పునరుద్ధరించాలని వినతి

జనగామ టౌన్, జూన్ 1 ప్రభాతవార్త :

జనగామ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనుల్లో భాగంగా గత 30సంవత్సరాలుగా ప్రజలవాడుకలో ఉన్న రెండవ ప్లాట్‌ఫారమ్ ద్వారాన్ని అధికారులు మూసివేయడంపట్ల స్థానిక ప్రజల నుండి తీవ్రఅభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈద్వారం మూసివేతవల్ల ఎదురవుతున్న సమస్యలపై సోమవారం బీజేపీ నాయకులు రైల్వేసూపరింటెండెంట్‌ను రాజ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ గతమూడు దశాబ్దాలుగా గిర్నిగడ్డ, లక్ష్మీబాయికుంట, గ్రైన్ మార్కెట్, వీవర్స్ కాలనీ, చీటకోడూర్, చౌడారం, వడ్లకొండ తదితరప్రాంతాల ప్రజలు, ప్రయాణికులు ఈ రెండవ ప్లాట్‌ఫారమ్ ద్వారాన్ని ఎక్కువగా ఉపయోగించుకునేవారని తెలిపారు. అయితే,



స్టేషన్ అభివృద్ధి పనుల పేరిట ఈ ద్వారాన్ని అకస్మాత్తుగా మూసివేయడంవల్ల చుట్టుపక్కల ప్రజలు రైల్వేస్టేషన్‌కు చేరుకోవడానికి అదనంగా రెండు నుండి మూడు కిలోమీటర్లు చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. దీనివల్ల తీవ్రకాలయాపన జరిగి, ప్రయాణికులు సమయానికిరైళ్లను అందుకోలేక మిస్‌అవుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సౌకర్యార్థం వెంటనే ఆద్వారాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

**ప్రమాదకరంగా మారిన చిన్నమోరి..:**

పట్టణంలోని 11వ వార్డుపరిధిలో ఉన్న పశువైద్యశాల సమీపంలోని చిన్నమోరి (కాలువ) ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని నాయకులు పేర్కొన్నారు. దీనివల్ల అక్కడ ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశంఉందని, ప్రజలభద్రతను దృష్ట్యా ఈ సమస్యను కూడా వెంటనే పరిష్కరించాలని రైల్వే సూపరింటెండెంట్ ద్వారా పై అధికారులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శోభనబోయిన సంపత్‌కుమార్, బీజేపీ రాష్ట్రనాయకులు శోభనబోయిన శివరాజ్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు బొమ్మకంటి అనిల్, పట్టణ ఉపాధ్యక్షుడు బింగి రమేష్, సతీష్, వినయ్, రమేశ్, రామకృష్ణ, రాజశేఖర్, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేటలో భారీగా గంజాయి పట్టివేత

**- ఒడిశా నుంచి తీసుకొస్తున్నట్లు సమాచారం**

**- రూ.8లక్షల విలువైన 14కిలోల గంజాయి స్వాధీనం**

బచ్చన్నపేట, జూన్ 1 ప్రభాతవార్త:

బచ్చన్నపేట మండలంలో గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్‌చేసి భారీమొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ పోలిస్‌కమిషనర్ ఆదేశాల మేరకు డిసిపి వెస్ట్‌జోన్ మర్గదర్శకత్వం నిర్వహించిన తనిఖీల్లో ఈ కేసును ఛేదించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు రాహుల్ ఆకలేకర్ మహారాష్ట్ర రాష్ట్రానికి చెందినవాడిగా గుర్తించారు. ఉపాధి నిమిత్తం జనగామ జిల్లాకు వచ్చిన అతను బచ్చన్నపేట మండలంలోని ఒగ్రామంలో బొమ్మలతయారీ సంస్థలో బండార్‌గా పనిచేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో



ఒడిశారాష్ట్రంలోని భువనేశ్వర్ నుంచి గంజాయిని కొనుగోలుచేసి, బస్సులో హైదరాబాద్‌కు తీసుకువచ్చినట్లు పోలీసులు తెలిపారు. అక్కడి నుంచి మరోబస్సులో బచ్చన్నపేటకు తరలిస్తుండగా ప్రత్యేకనిఘా బృందం పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుడివద్ద నుంచి 14కిలోల గంజాయి స్వాధీనం చేసుకోగా, దానివిలువ సుమారు రూ.8లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ మేరకు ఎన్‌డీపీఎస్ చట్టం1985కింద కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించిన సీఐ ఎం.అబ్బయ్య, ఎస్ఐ శ్రీకాంత్, పోలీసు సిబ్బంది పనితీరును జిల్లా ఎస్పీ అభినందించారు. ప్రజలు మాదకద్రవ్యాల గురించి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారివివరాలు గోప్యంగా ఉంచబడతాయని సిఐ తెలిపారు. సమాచారం అందించిన వారికి రూ.100 నుంచి రూ.ఒక లక్ష వరకు నగదుబహుమతి అందజేయనున్నట్లు వెల్లడించారు.

## ముస్సిపల్ కమిషనర్‌గా రాజశేఖర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

జనగామ, జూన్ 1 ప్రభాతవార్త:



జనగామ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా సీహెచ్.రాజశేఖర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మున్సిపల్‌కౌన్సిలర్లు, అధికారులు, కార్యాలయ సిబ్బంది నూతన కమిషనర్‌కు ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి, పట్టణ ప్రజలకు మెరుగైనసేవలు అందించేందుకు తమవంతు సహకారం అందిస్తామని కౌన్సిలర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ సీహెచ్.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన పరిపాలన అందించడంతోపాటు పట్టణ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 5న జరిగే ర్యాలీ ధర్నా విజయవంతం చేయాలి



జనగామ, జూన్ 1 ప్రభాతవార్త:

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకోసం తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 5న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ర్యాలీ, ధర్నాను విజయవంతం చేయాలని కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జనగామ పట్టణంలోని స్టేషన్‌రోడ్డులో గల ప్రభుత్వ పాఠశాలలో గోడపత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ఎన్.ఎన్. రాజు, కార్యదర్శి ఎం.డి. షరీఫ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎ. నరసింహారెడ్డి, టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో 10శాతం, రాష్ట్ర ప్రభుత్వం 20శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న రెసిడెన్షియల్ పాఠశాలలకు పక్కా భవనాలు, అవసరమైన భౌతిక వసతులు కల్పించి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా అభివృద్ధి చేయాలని, ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ నాయకులు ఎం.డి.అంకుశావలి, శ్రీనివాస్‌చారి, జగ్గారెడ్డి, అఫ్సర్, మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, రాజారెడ్డి, రమేష్, రామచంద్రం, వరప్రసాద్, అనిల్, గణేష్, రాజయ్య, శోభన్, ఖలీల్, కనకయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు

నర్మెట, జూన్ 1 ప్రభాతవార్త :



ధాన్యం తరలింపు వేగవంతం చేశామని, రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని తహసిల్దార్ కలకుంట్ల వెంకట రామానుజా చార్యులు, ఎస్ఐ నైనాల నగేష్ అన్నారు. నర్మెట మండలంలోని ధాన్యంకొనుగోలు కేంద్రాలను సోమవారం తనిఖీ చేసిన వారు వెల్దండ ఐకేపీ సెంటర్ నుండి ఆరు ట్రాక్టర్లు, ఒక లారీ ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించారు. వారి వెంట ఆర్ఐ సింగారపు సాయిబాబా, ఏపీఎం ప్రమీల, సిబ్బంది, ఐకెపి నిర్వాహకులు ఉన్నారు.

# నర్సంపేట వార్త

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో భారీ చేరిక

## -కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, జూన్ 1, ప్రభాతవార్త



మండలంలోని రాజుపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తండ వెంకటేశ్వర్లు, క్యాషియర్ కోతి భాస్కర్, వీరితో సుమారుగా 52 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలు, ముఖ్యంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ, ఎన్నో ప్రతిష్టాపకమైన సంస్థలను నియోజకవర్గంలో స్థాపిస్తూ, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న నర్సంపేట ఎమ్మెల్యే నాయకత్వాన్ని మెచ్చి, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం ప్రజలకు సేవ చేసేందుకు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నానని, అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పైరవులకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేశామని, పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాజుపేట గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో రాజుపేట గ్రామానికి 30 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు, రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 500 కి సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నమని, 2 లక్షల రుణమాఫీ చేశామని, దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్‌పై సన్న బియ్యం ఇస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నూతన గృహాన్ని ప్రారంభించిన ఎంపిడివో



దుగ్గొండి, జూన్ 1, ప్రభాతవార్త

మండలంలోని మైసంపల్లి నరగామంలో పోతారపు అనిత సంపత్‌ల ఇందిరమ్మ నూతన గృహాన్ని ఎంపిడివో అరుందతి, సర్పంచ్ వేముల ఇంద్రదేవ్‌లు పాల్గొన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆనందం, వార్డ్ మెంబర్లు విజయలత, బోయిని రజిత, గంగారపు రజిత, ఇటుకాల రవి, రమేష్, గ్రామస్తులు వెంగల రవీందర్, గంగారపు సందీప్, సమ్మయ్య, వేముల ధర్మవీర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల దోపిడిని అరికట్టాలి: వాసునాయక్

నర్సంపేట, జూన్ 1, ప్రభాతవార్త



రైస్ మిల్లర్ల దోపిడిని అరికట్టాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్డిఓకి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని 6 మండలాలలో వరి కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్స్, కొనుగోలు కేంద్రాలు కుమ్మక్కై రైతుల నుండి బస్తాకు మూడు కేజీల కటింగ్ పెడుతున్నారన్నారు. ఇది రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని, రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలని రైతులను కాపాడాలని, ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని లేకపోవడంతో రైస్ మిల్లర్స్ రైతుల రక్తాలను జలగలాగా పిండి పీడిస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎగుమతి పేరుతో దోపిడీ, దిగుమతి పేరుతో దోపిడి వెయిటింగ్ చార్జీలతో దోపిడి చేసి రైతులను మోసం చేస్తున్నారన్నారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను రాజు చేస్తానని రైతును రాజు చేయడమే మా లక్ష్యమని ప్రభుత్వం చేస్తుందన్నారు. కానీ ప్రభుత్వంలో పని చేస్తున్నటువంటి అధికారులు మాత్రం దళారులకు బ్రోకర్లకు మోసగాళ్లకు వత్తాసు పలుకుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు పౌరసరఫరాల అధికారులు తక్షణమే ఈ దోపిడీని అరికట్టకపోతే లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వరుసగా ధర్నాలు నిరసన కార్యక్రమాలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధరావత్ సుభాష్ నాయక్ టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణి



దుగ్గొండి, జూన్ 1, ప్రభాతవార్త

మండలంలోని మర్రిపల్లి గ్రామంలో కన్నెబోయిన సాంబయ్య, కూకట్ల కోమల సాంబయ్యలకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను గ్రామ సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంట రాజుకుమార్, గ్రామ ఉపసర్పంచ్ బోయిని రంజిత్, వార్డు సభ్యులు గాజు శివాజీ, కుక్కమూడి రాజేందర్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ, మాజీ సర్పంచ్ కుక్కమూడి సదానందం, నాయకులు పొన్నాల రాజిరెడ్డి, సోనబోయిన ఐలయ్య, కుక్కమూడి బిక్షపతి, చవ్వాని రాజు, పొన్నాల మహిపాల్, తలబోయిన నాగరాజు, కన్నెబోయిన సురేష్ ు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలి

దుగ్గొండి, జూన్ 1, ప్రభాతవార్త




కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల విధానాల కారణంగా నేడు భారత ప్రజలు, రైతులు, కార్మికులు, కర్షకులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఆదివాసీలు తీవ్రమైన సామాజిక ఆర్థిక పర్యావరణ సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఎంసిపి ఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ ఆరోపించారు. సోమవారం ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా భారత రాష్ట్రపతికి స్థానిక తహసిల్దార్ ద్వారా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హాజరైన డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనాలోచిత విధానాల కారణంగా దేశంలో కార్పొరేట్, పెట్టుబడి దారిశక్తులు, విదేశీ సామ్రాజ్యవాదులు లబ్ధి పొందుతున్నారని దేశ ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, ఇది కేంద్ర ప్రభుత్వ పరిపాలన వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం భారత ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటుందని, దేశ ప్రజల మధ్య ఏర్పడిన సామాజిక ఆర్థిక అసమానతలను తొలగించడానికి ఏమాత్రం కృషి చేయడం లేదని విమర్శించారు. దేశానికి స్వతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు పూర్తయిన రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ప్రకటించి అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేవాలయాలకు ఇచ్చినంత ప్రాధాన్యత, విద్యాలయాలకు ఇవ్వడం లేదని, దేశీయ విద్యా విధానాన్ని పూర్తిగా నాశనం చేసి, కార్పొరేట్ విదేశీ సామ్రాజ్య వాద అనుకూల విద్యా విధానాన్ని ప్రవేశపెడుతున్నదని, తద్వారా దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు కార్పొరేట్ విద్యను అభ్యసించడంలో వెనుకబడి, ఏ విధమైన ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా కాలం వెళ్లబుచ్చుతున్నారని ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని, మహిళా కార్మిక కర్షక రైతు వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకొని నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని లేని పక్షంలో ప్రజలను చైతన్య పరిచి ప్రజా ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎల్లబోయిన రాజు, రైతు సంఘం నాయకులు కామ్రేడ్ పేరబోయిన ఐలోని, మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ పకీడే చందర్ రావు, పేర బోయిన చేరాలు పాల్గొన్నారు.

# ప్రజలపై పెనుభారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం

చెన్నారావుపేట, జూన్ 1, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులతో కుమ్మక్కై ప్రజలపై పెను భారాన్ని మోపుతుందని ఎంసిపిఐ(యు) మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ చెన్నారావుపేట మండల తహసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రజలపై మోయలేని భారాలను మోపుతూ ప్రజలను మరింత పేదవాళ్లుగా తయారయ్యేందుకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కారణమవుతున్నదని ,ఒకవైపు నిరుద్యోగం, ఆకలి చావులు ఆత్మహత్యలు పెరిగిపోతున్న తరుణంలో మరోవైపు మూలిగే నక్కపై తాటిపండు పడ్డచందంగా పెట్రోల్, డీజిల్ భారం సామాన్య ప్రజల పాలిట శాపంగా మారాయన్నారు. ఈ తరుణంలో ప్రజలు మేలుకొని తిరగబడకపోతే ప్రజలు మరిన్ని కష్టాలను చవి చూడాల్సి వస్తుందని ప్రజా ఉద్యమాల వైపు చైతన్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో చినురి యాకయ్య, వెంకట్ రెడ్డి, శ్రీను, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణి

దుగ్గొండి, జూన్ 1, ప్రభాతవార్త



మండలంలోని స్వామిరావుపల్లె గ్రామంలో ఉపాధిహామి కూలీలకు సర్పంచ్ తప్పెట్ల చిరంజీవి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామి కూలీలు ఉపాధిహామి పథకం సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎండలు తీవ్రతరంగా ఉన్నందున జాగ్రత్తలు పాటిస్తూ పనులను నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఆశా వర్కర్ సరస్వతి, ఉపాధిహామి కూలీలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదోడి సొంతింటి కల సహకారం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జూకల్ లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం**

**ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

చిట్యాల, జూన్ 1 ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదోడి సొంతింటి కల నెరవేర్చడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఈ మేరకు మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన బయగాని మమత రాజు లు నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై గృహాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.



ప్రధానంగా మహిళా సంక్షేమం, రైతు సంక్షేమ మే లక్ష్యంగా అనేక పథకాలను రూపొందించి, అమలుపరుస్తుందని అన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు నిర్మించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించి, ప్రధానంగా మహిళా సాధికారత ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్యా ,వైద్యం, సంక్షేమం వైపు కాంగ్రెస్ ప్రభుత్వం పయనిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధితోపాటు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మమతా రాజు దంపతులకు వస్త్రాలు బహుకరించి, అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, ఎంపీడీవో జయశ్రీ, తహసిల్దార్ వసంతరావు, సర్పంచ్ ఎలగొండ సంధ్యారాణి తిరుపతి, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

---

## నూతన గృహప్రవేశములు..

టేకుమట్ల జూన్ 1 ప్రభాతవార్త



టేకుమట్ల మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం చేసిన సర్పంచులు. టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి గ్రామ సర్పంచ్ వ్యాసనవేణి శ్రీలేఖ, సతీష్ రావు, ఎం పేడు గ్రామ సర్పంచ్ ఇసంపల్లి హారిక, కుందనపల్లి గ్రామ సర్పంచ్ పొన్నం సాంబయ్య, బుర్నపల్లి గ్రామ సర్పంచ్ నేరెళ్ల రామకృష్ణ నూతన గా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ హాజరై. లబ్ధిదారులకు శాలువులతో ఘనంగా సత్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ. టేకుమట్ల మండలంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో మండలంలో 300కు పైగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు చేపట్టి నూతన ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన ఆనంద వ్యక్తం చేశారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ. పేదోని ఇంటి కల నెరవేర్చిన భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు కి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత

**మొగుళ్లపల్లిలో ఇందిరమ్మ గృహప్రవేశానికి**

**హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

మొగుళ్లపల్లి,జూన్ 01, ప్రభాత వార్త



:రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో క్యాతరాజు స్వాతి దశరథం దంపతుల నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళా సంఘాల ద్వారా పెద్ద ఎత్తున రుణ సదుపాయాలు కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేర్లపైనే మంజూరు చేయడం ద్వారా కుటుంబ ఆస్తులపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు,కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తం ఉండాలి

గణపురం, జూన్ 01,ప్రభాతవార్త,



ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎంపి వైద్యుల సంఘం జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ సోమవారం వీడియోలో చేసిన ప్రకటనలో కోరారు. ఎండలు ఎక్కువగా కొడుతున్న కారణంగా గ్రామాల్లో ప్రజలు 10 గంటల లోపే వారి దినచర్యలో భాగంగా రోజు వారి పనులను ముగించుకొని ఇళ్ళు చేరాలని పనులు చేసే సమయంలో అత్యావసరం అయినట్లయితే బయటికి వెళ్ళేటప్పుడు నెత్తి పై టోపీ గాని మందవు దుస్తువు ధరించాలన్నారు. ఎక్కువగా నీళ్ళు త్రాగాలని, ఓ ఆర్ ఎస్ గాని లేక గ్లూకోస్ పౌడర్ వాటర్ త్రాగాలని గంటకోసారి నీళ్లతో టవల్ తడుపుకొని ముఖం కళ్ళు చేతులు తుడుచుకోవాలి. ఎండ తీవ్రతతో వాంతులు,విరోచనాలు అయినట్లయితే వైద్యులను సంప్రదించాలని ఇలాంటి ముందు జాగర్తలు పాటించాలని జిల్లా ప్రజలను కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించిన కైలాపూర్ సర్పంచ్ కొడారి

చిట్యాల, జూన్ 1 ప్రభాతవార్త:



మండలంలోని కైలాపూర్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ గృహాన్ని సోమవారం సర్పంచ్ కొడారి ఓదెలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఓదెలు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని అన్నారు. మంజూరైన లబ్ధిదారులు త్వరగా తిను ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, ఎంపీడీవో జయశ్రీ, హౌసింగ్ ఏఈ సౌమ్య, పంచాయతీకార్యదర్శి అజీరా బేగం, ఉప సర్పంచ్ చింతల లక్ష్మీ ప్రసదానందం, వార్డు సభ్యులు తాత సమ్మక్క, చింతల రాజమౌళి, బోయిని రమ్య, జెట్టి రజితరమేష్, దానవేని రమేష్, వేముల కావ్యాహరీష్, అన్న రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మరిపెడలో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు

మరిపెడ, జూన్ 1 (ప్రభాత వార్త):

మరిపెడ మండలంలోని కాకతీయ కళాతోరణం సమీపంలో సోమవారం పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అదనపు ఎస్సై ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ బుక్, ఇన్సూరెన్స్ తదితర వాహన పత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మంగ్య నాయక్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కేటికే I ఫిట్ సెక్రటరీగా గౌతమ్‌రాజ్ ఎన్నిక

భూపాలపల్లి, జూన్01, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఎస్సీ అసోసియేషన్ ఫిట్ సెక్రటరీగా వాదపల్లి గౌతమ్‌రాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ గడిపె చక్రపాణి ప్రకటించారు. సోమవారం కేటికే 1వ గని ఎస్సీ సమావేశం నిర్వహించగా పలు విషయాలను చర్చించిన అనంతరం నూతన ఫిట్ సెక్రటరీ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికకు పరిశీలకులుగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం వి రావు వ్యవహరించగా లైజన్ ఆఫీసర్ ఆర్ చంద్రశేఖర్‌రావు, బ్రాంచి కార్యదర్శి మండల శ్రీనివాస్, వర్కింగ్ ప్రసిడెంట్ జనగాం రాయమల్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిట్ సెక్రటరీగా ఎన్నికైన గౌతమ్‌రాజ్ మాట్లాడుతూ కేటికే 1వ గనిలో ఎస్సీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, నా ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బెస్ట్ సింగరేణీయన్ అవార్డుకు ఎంపికైన రాజయ్య

భూపాలపల్లి, జూన్01, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాకు చెందిన కొమురవెల్లి రాజయ్య ఈ ఏడాది బెస్ట్ సింగరేణీయన్ అవార్డుకు ఎంపికయ్యారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02లో ఫిట్టర్ (ఓసీపీఎస్)గా విధులు నిర్వహిస్తున్న కొమురవెల్లి రాజయ్య ఈ ఏడాది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని ఈ అవార్డుకు ఎంపికైనట్లు సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. గత 40 ఏళ్లుగా సింగరేణిలో పనిచేస్తున్న రాజయ్య 2017లో ఏరియా స్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా అవార్డును పొందారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పాటు క్రమశిక్షణ గల ఉద్యోగిగా పనిచేస్తూ సంస్థ రక్షణ సూత్రాలకు అనుగుణంగా పనిచేసిన ఆయనను ఈ ఏడాది ఈ అవార్డుకు ఎంపిక చేయటం జరిగింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలో జరిగే కార్యక్రమంలో సింగరేణి సీఎండీ చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు.

## సింగరేణి ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

భూపాలపల్లి, జూన్01, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని సింగరేణిలో అత్యుత్తమ సేవలను అందించిన అందించిన వారిని సత్కరించటం ఆనవాయితీగా కొనసాగుతున్నది. ఇందులో భాగంగా భూపాలపల్లి ఏరియా నుండి ఇద్దరు ఉద్యోగులను కంపనీ స్థాయికి ఎంపిక చేయటం జరిగిందని ఏరియా అధికార ప్రతినిధి ఎస్ శ్యాంసుందర్ తెలిపారు. కేటికే 1వ గనిలో పనిచేస్తున్న ఎస్‌డిఎల్ ఆపరేటర్ లకావత్ శంకర్ ఏరియా స్థాయి ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక కాగా కంపనీ స్థాయి ఉత్తమ ఉద్యోగిగా కేటికే ఓసీపీ 02లో పనిచేస్తున్న ఫిట్టర్ కొమురవెల్లి రాజయ్య ఎంపికైనట్లు వెల్లడించారు. కంపనీ స్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన కొమురవెల్లి రాజయ్యను కొత్తగూడెంలో జరిగే వేడుకల్లో సింగరేణి సీఎండీ చేతుల మీదుగా సన్మానం చేయటం జరుగుతుందన్నారు.

## యుఆర్ఎస్ పాఠశాలకు పక్కా భవనం నిర్మించాలి

భూపాలపల్లి, జూన్01, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలకు పక్కా భవనం నిర్మించాలని బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు కొల్లోజు దిలీప్‌కుమార్ కోరారు. సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు పక్కా భవనం లేనందున విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, శిథిలావస్థలో ఉన్న ప్రవేట్ భవనంలో కొనసాగటం వలన భయాందోళనలకు గురవుతున్నారని, వెంటనే స్పందించి పక్కా భవనం నిర్మించాలని కోరారు. నాయకులు భూక్య హరీష్‌నాయక్, రమ, నాగేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మ్యూటేషన్‌ను రద్దు చేయాలి

**-కలెక్టర్‌కు బాధితురాలి వినతి**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

జిల్లాలోని చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామంలో ఉన్న భూమిని అక్రమంగా మ్యూటేషన్ చేసుకున్నారని తక్షణమే అట్టి మ్యూటేషన్ రద్దు చేయాలని ఖమ్మం జిల్లాకు చెందిన పల్లె ఉమారాణి జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం జయ్యారంలో ఉన్న మా కుటుంబ ఆస్తి సర్వే నెంబర్లు 34/ఆ/1, 570/ఆ, 570/ఆ, 570/ఇ, 571/అ/1, 574, 34/అ, 564/అ లలో గల



సుమారు 12ఏకరాల భూమిని గిఫ్ట్‌డీడ్‌లో ఫొర్జరీ సంతకాలతో అట్టి భూమిని మ్యూటేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మ్యూటేషన్ సమయంలో తమకు ఎలాంటి సమాచారం లేకుండా, మా అభ్యంతరాలు వినకుండా ఏకపక్షంగా చిన్నగూడూరు తహశీల్దారు మ్యూటేషన్ చేశారని ఆరోపించారు. ఇట్టి భూమి న్యాయస్థానం సంబందిత అధికారుల పరిధిలో విచారణలో ఉండగా మ్యూటేషన్ ఏ ప్రతిపాదికన చేశారని మండిపడ్డారు. అమెరికాలో ఉన్న ఎన్.ఆర్.ఐ హాజరు కాకుండానే ఎలాంటి జిపిఎ, బయోమెట్రిక్ లేకుండానే ప్రభుత్వ నిబందనలకు విరుద్ధంగా మ్యూటేషన్ జరిగిందన్నారు. ఇట్టి భూమి అంశంపై సమగ్ర విచారణ జరిపించి మ్యూటేషన్ రద్దు చేయాలని అదే విధంగా విచారణ పూర్తి అయ్యే వరకు భూమికి సంబందించి ఎలాంటి మార్పులు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆమె జిల్లా కలెక్టర్‌ను కోరారు.




## స్వామినాథన్ కమిషన్ ఆధారంగా మద్దతు ధరలు నిర్ణయించాలి

**మహబూబాబాద్ టౌన్, జూన్1,ప్రభాతవార్త:**




స్వామినాథన్ కమిషన్ నివేదిక ఆధారంగా మద్దతు ధరలు నిర్ణయించాలని ఎస్.కె.ఎం జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్‌లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులు మద్దతు ధరలు మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ.10, వరిధాన్యం క్వింటాకు రూ.72 నామమాత్రం పెంపుదలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చ జాతీయ కమిటీ పిలుపుమేరకు నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కేంద్రప్రభుత్వం ఎరువులు, పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెంచి రైతులు వ్యవసాయంపై పెనుబారం వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అచ్చు, వీరా, కిషన్, వీరన్న, తావురియా, జమున, శాంతి, సునిత, నారాయణ, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

**మహబూబాబాద్ టౌన్, జూన్1,ప్రభాతవార్త:**



తెలంగాణ అమరవీరుల ముగింపు వారోత్స వాల సందర్భంగా తెలంగాణ ప్రజాఫ్రంట్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని సుందరయ్య భవన్‌లో జరిగే రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని ప్రజాఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెంతన సంజీవరావు పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోపిడి, అణిచివేత విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సి న అవసరం ఉందన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులపై అక్రమంగా మోపబడిన ఉపా తదితర కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జూన్ 2న జరిగే రాష్ట్రస్థాయి సదస్సు కు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సత్యనారాయణ, సిద్ధార్థ, జంపాల విశ్వ, సత్య నారాయణ, శ్రీనివాస్, శ్రీనుగౌడ్, శ్రీను, హరి, అశోక్, సూర్యప్రకాష్, చందులాల్, ఐలేష్, దేవి, లక్‌పతి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు, విత్తన దుకాణాల్లో తనిఖీలు

**మహబూబాబాద్ రూరల్, జూన్1,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ మున్సి పాలిటి పరిధిలోని ఎరువులు, పురుగుమందుల, విత్తన దుకాణాల్లో విజిలెన్స్ సీఐ రాకేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్.తిరుపతి రెడ్డిలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. మున్సి పాలిటి పరిధిలోని కిసాన్ అగ్రిమాల్, బాలాజీఅగ్రిమాల్, శ్రీనివాస రైతుసేవా కేంద్రం దుకాణాల్లో పత్తి, మిరప, మొక్కజొన్న విత్తనాల పాకెట్‌లను, వాటి మీద ఉన్న లాట్ నెంబర్లను, తయారు చేసిన కంపెనీ వివరాలు, లైసెన్స్‌ల అనుమతి వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిసాన్ అగ్రిమాల్‌లో మై సీడ్స్ కంపెనీకి చెందిన పత్తి విత్తనాలు, సీడ్ పార్క్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన పత్తి పాకెట్లు మొలకశాతంకై ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. ఈపాస్ మిషన్‌లో ఉన్న ఎరువుల స్టాక్ వివరాలను, దుకాణంలో నిల్వ ఉన్న ఎరువుల వివరాలను పరిశీలించారు. ఈ మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని డిలర్లను ఆదేశించారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.



## రైతులకు ఊరటగా పచ్చిరొట్టె విత్తనాల పంపిణీ ప్రారంభం

**మరిపెడ, జూన్ 1: (ప్రభాత వార్త);**



మరిపెడ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో పచ్చిరొట్టె విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం మున్సి పల్ చైర్‌పర్స న్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పచ్చిరొట్టె పంటల సాగు ద్వారా భూసారాన్ని పెంపొందించుకోవడంతో పాటు రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న వివిధ పథకాలు, సబ్సి డీ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్స న్ కాలం సునీత రవీందర్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి వీరాసింగ్, ముదిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రైతులకు విత్తనాల పంపిణీ చేపట్టి, వాటి వినియోగం, సాగు విధానాలపై అధికారులు అవగాహన కల్పించారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విత్తనాలను స్వీకరించారు.

## మరిపెడ మున్సిపల్ కమిషనర్‌గా నరేష్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**మరిపెడ, జూన్ 1 (ప్రభాత వార్త):**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సి పాలిటీలో నూతన కమిషనర్‌గా కంచర్ల నరేష్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు కమిషనర్‌గా సేవలందించిన రామడుగు విజయనంద్ పదోన్నతిపై కొత్తగూడెం మున్సి పల్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ కావడంతో, భువనగిరి మున్సి పాలిటీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కంచర్ల నరేష్ రెడ్డిని మరిపెడ మున్సి పల్ కమిషనర్‌గా నియమించారు.ఈ సందర్భంగా మున్సి పల్ చైర్మన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రామడుగు విజయనంద్‌కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి, శాలువాతో సన్మానించారు. మరిపెడ మున్సి పాలిటీ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు.అదే కార్యక్రమంలో నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కంచర్ల నరేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా స్వాగతం పలికారు. మున్సి పాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో మున్సి పల్ కార్యాలయ సిబ్బంది, వార్డు కౌన్సి లర్లు, ప్రజాప్రతినిధులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పరిహారం కోసం కలెక్టరేట్‌కు వెళ్తే

**అటెండర్ మహిళ పట్ల అసభ్య ప్రవర్తన**

**-అటెండర్‌ను చెప్పుతో కొట్టిన సదరు మహిళ**

**మహబూబాబాద్ టౌన్, జూన్1,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పరిహారం కోసం ఒ మహిళ వెళ్లగా అక్కడ విధులు నిర్వహించే అటెండర్ అసభ్యంగా ప్రవర్తించడంతో సదరు మహిళ చెప్పుతో కొట్టిన ఘటన కలెక్టరేట్‌లో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితె మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన ఓ మహిళ తనకు చెందిన భూమిని గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో కోల్పోగా పరిహారం కోసం గత కొన్ని రోజులుగా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతుంది. ఈ క్రమంలో కలెక్టరేట్‌కు చెందిన అటెండర్ నేను కూడా అదే రూట్‌లో వెళ్తున్నానని ఆమెకు లిఫ్ట్ ఇస్తానని చెప్పి బైక్ ఎక్కించుకొని పర్వతగిరి గ్రామ శివారుకు వెళ్లాక తనపై అసభ్యంగా ప్రవర్తించాడని బాధితురాలు ఆరోపించింది. దీంతో మనస్తాపానికి గురైన సదరు మహిళ ఇంటికి వెళ్లి ఆత్మహత్యా ప్రయత్నం చేయగా గమనించిన కుటుంబ సభ్యులు, బంధువులు విషయం తెలుసుకొని సోమవారం జిల్లా కలెక్టరెట్‌కు చేరుకొని సదరు అటెండర్‌పై దేహశుద్ధి చేశారు. సదరు మహిళ అటెండర్‌పై చెప్పుతో కొట్టడంతో కొద్దిసేపు కలెక్టరేట్‌లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి అటెండర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## పార్ట్ టైం అధ్యాపకులకు కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 1 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని వివిధకళాశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులందరికీ ఉద్యోగభద్రత కల్పించాలని కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ వి.రామచంద్రన్ కు వినతిపత్రం అందించారు. యూనివర్సిటీ పరిధిలో పార్ట్ టైం అధ్యాపకులు 165మంది వివిధ కళాశాలలో పనిచేస్తున్నారన్నారు. గత 20 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనలతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ విద్యార్థులకు బోధనలను చేస్తున్నారని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పార్ట్‌టైం అధ్యాపకులందరికీ 50వేల రూపాయలు ఇవ్వాలని పొందుపరిచారని తెలిపారు. తెలంగాణలోని అన్నియూనివర్సిటీలో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులకు పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, యూనివర్సిటీలో మనుగడ సాగించాలంటే పార్ట్ టైం టీచర్ల యొక్క ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కానీ వారికి ఇచ్చేటటువంటి వేతనాలుమాత్రం సెమిస్టర్ ప్రకారంగా అనగా సంవత్సరంలో ఆరునెలల జీతాలను పొందుతూ సంవత్సరం మొత్తంగా యూనివర్సిటీలకు వెట్టిచాకిరి చేస్తూ వాళ్ళ కుటుంబాలు భారమై బాధాతప్త హృదయాలతో చింతిస్తున్నాయన్నారు. తెలంగాణ యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్లపరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందని, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ కాంగ్రెస్ మేనిఫెస్టో పొందుపరిచేటట్లు కనీస వేతనం రూ.50వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఐలేశ్వర్, డాక్టర్ బండి శ్రీనివాస్, పబ్లిక్‌ఆడ్ డాక్టర్ చల్ల శ్రీనివాస్, డాక్టర్ హరిశంకర్, డాక్టర్ వావిళ్ళ కుమారస్వామి,డాక్టర్ బి.నవీన్, డాక్టర్ రవీందర్, ఎకనామిక్స్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త



## విధుల్లో చేరిన నూతన కార్యదర్శులు

**నెల్లికుదురు జూన్ 1 ప్రభాతవార్త :**

సాధారణ బదిలీలలో భాగంగా మండలానికి కేటాయించబడిన నూతన కార్యదర్శులు విధులలో చేరినట్లు ఎంపీడీవో సింగారపు కుమార్ తెలిపారు సోమవారం ఆయన మాట్లాడుతూ మండలం నుండి 8 మంది కార్యదర్శులు బదిలీ అవ్వగా ఏడుగురు కార్యదర్శులు మండలానికి కేటాయించబడ్డారని తెలిపారు ఇందులో దేవయ్య నెల్లికుదురు, మల్లికార్జున స్వామి కాచికల్, సాయి కృష్ణ నల్లగుట్ట తండా, మహేష్ కాశ్య తండా, ఆంజనేయులు హనుమాన్ నగర్ తండా, నరసింహమూర్తి హేమ్లా తాండ , మణికుమార్ వస్రాం తండా గ్రామాలలో రిపోర్టు చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా వారి వెంట ఎంపీఓ బానోతు పద్మ తదితరులు ఉన్నారు

# పేదలు నడిచే దారికి పట్టింపేది.

**చెరుకూరు ధర్మవరం మధ్య రహదారిని వెంటనే పునరుద్ధరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా..**

**ప్రజా సమస్యలు పట్టించుకోవటం లో ప్రజాప్రతినిధులు విఫలం...**

**2021 నుండి రహదారి నిర్మాణానికి అడ్డంకులు**

**చోద్యం చూస్తున్న పాలకులు, ప్రజాప్రతినిధులు**



**సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళన కొనసాగిస్తాం...**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ దావుద్.....**

**ప్రభాతవార్త వాజేడు** పేదల నడిచే రహదారి పై పట్టింపేది అని వాజేడు మండలం లో చేరుకూరు ధర్మవరం ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం చేపట్టకపోవటం తో గుంతలు ఏర్పడి, ఇరుకు రోడ్డు లో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అయినా ప్రభుత్వం గాని ప్రజా ప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ దావుద్ అన్నారు. సోమవారం చేరుకూరు ధర్మవరం ఆర్ అండ్ బి రహదారి దిగ్బంధన కార్యక్రమం లో పాల్గొని వారు మాట్లాడుతూ 2021 లో ఎల్ డబ్ల్యూ ఈ నిధులలో 13 కోట్ల రూపాయలు అప్పటి బి ఆర్ యస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే 3 కిలో మీటర్ల రోడ్డు మాత్రమే ఆపివేశారు అని రోడ్డు నిర్మాణం చేపట్టాలి అంటే 47,50,000 రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని లేని యడల నిర్మాణం చేపట్టేది లేదని ఆపివేశారు అని, ఇప్పుడు అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నష్టం పరిహారం ఇవ్వకుంట, అటవీ శాఖ అధికారులతో మాట్లాడకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు అన్నారు. రోడ్డు నిర్మాణం కోసం జిల్లా మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్న ఏ మాత్రం ఫలితం లేదని, సమస్య పరిష్కారం చేయకుంట కాలయాపన చేస్తున్నారని ఇది ఎంత వరకు సరైంది కాదని వారు అన్నారు, ఈ మండలం లో ఉన్న కాంగ్రెస్ నాయకులు సర్పంచులు ఎందుకని రోడ్డు సమస్య పై ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లాటం లేదని, అటవీ శాఖ అభివృద్ధి చైర్మన్ ఈ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అయి ఉండికూడా అటవీ శాఖ తో ఎందుకని మాట్లాడటం లేదని సమస్య



పరిష్కారం కోసం ఎందుకు చొరవ చూపటం లేదని వారు అన్నారు.సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ కర్ర గుట్టలలో 40కిలో మీటర్ల రోడ్డుకు అటవీశాఖ కి ఎంత నష్ట పరిహారం చెల్లించరో అటవీశాఖ వెల్లడించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధాని, అంబానీలకు ఒక న్యాయం, పేద ప్రజలకు ఒక న్యాయం నా అని వారు అన్నారు,10రోజుల నుండి ఆందోళన చేస్తున్న ఈ ప్రభుత్వం కు చీమకుట్టినట్లు కూడా లేదని, గ్రామపంచాయతి తీర్మానం చేయాలనీ సర్పంచ్ లకు వినతిపత్రం ఇచ్చిన ఫలితం లేదని ఫారెస్ట్ అధికారులను జిల్లా ఉన్నత అధికారులను ఎందుకని ప్రశ్నించటం లేదని సమస్య పరిష్కారం కోసం ఎందుకు ఆందోళన బాట పట్టటం లేదని వాళ్లకు ఉన్న అధికారాలను ఎందుకు ఇపయోగించటం లేదని వారు మాట్లాడుతూ అన్నారు... సమస్య పరిష్కారం కు పునుకోకపోతే ఈ ప్రాంత బంద్ తో పాటు జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తా రోకో కార్యక్రమం చేపడతం అని ఎట్టి పరిస్థితి లో రోడ్డు సమస్యను వదిలి పెట్టె ప్రసక్తే లేదని వారు అన్నారు... రోడ్డు సమస్య పరిష్కారం కోసం చేరుకూరు ధర్మవరం రహదారిపై శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని బలవంతగా పోలీసులు అరెస్ట్ చేయటం కార్యక్రమం ను విచ్చిన్నం చేయటం సరైంది కాదని మా శాంతి యుత ఆందోళనను అడ్డుకోవటం ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని రఘుపతిరావు అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు జెజ్జరి దామోదర్, బచ్చల క్రిష్ణబాబు, గౌరారపు చంద్రశేఖర్, గార సదక్రిన్, భోగట సత్యం, బలుసుపాటి నరేష్ కుర్సం ప్రవీణ్, పుల్లూరి యశోద, శాంతకుమారి, తదితరలు పాల్గొన్నారు.

## గ్రామాలలో సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలు

**నెల్లికుదురు జూన్ 1 ప్రభాతవార్త :**

మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం సామూహిక ఇందిరమ్మ గృహా ప్రవేశాలు చేయడం జరిగిందని



ఎంపీడీవో సింగారపు కుమార్ ఎంపీఓ బానోత్ పద్మ సంయుక్తంగా తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని నెల్లికుదురు, మదనతుర్తి, హనుమాన్ నగర్ తండా, గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో ఒకేరోజు ఒకే సమయానికి సామూహికంగా గృహప్రవేశాలు ఇందిరమ్మ లబ్ధిదారులు ఆనందంతో జరుపుకున్నారని తెలిపారు ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు పులి వెంకన్న , వడ్లకొండ రాధ , గుగులోతు అశోక్, పంచాయతీ కార్యదర్శులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నూతన దంపతులను ఆశీర్వదించిన జంగా.రాఘవరెడ్డి

**కాజీపేట్ మండల్ జూన్01(ప్రభాతవార్త);;**

హనుమకొండ జిల్లా కాజీపేట మండలం 64 డివిజన్ టేకులగూడెం,మొహమ్మద్.యాకూబ్ పాషా కుమారుడు మొహమ్మద్.ఫిరోజ్ వివాహానంతర వలీమా(రిసెప్షన్) కార్యక్రమానికి జంగా.రాఘవరెడ్డి హాజరై నూతన దంపతులను కలిసిఆశీర్వదించారు.వారి దాంపత్య జీవితం ,ఆనందంగా, ఆయురారోగ్యాలతో,సుఖశాంతులతో కొనసాగాలని, ఆకాంక్షి ంచారు.కుటుంబ సభ్యులను పలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మిత్రులు, బంధువులు ,శ్రేయోభి లాషులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## మహాముత్తారంలో 50 శాతం రాయితీపై జీలుగ విత్తనాల పంపిణీ...

### 25 క్వింటాళ్లు సిద్ధం చేసినట్లు వెల్లడించిన మండల వ్యవసాయ అధికారిణి అనుష

**మహాముత్తారం, జూన్ 1, ప్రభాతవార్త**

రాబోయే వానాకాలం 2026 సీజన్ కోసం మహాముత్తారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 25 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను



50 శాతం రాయితీపై పంపిణీకి సిద్ధం చేసినట్లు మండల వ్యవసాయ అధికారిణి జి. అనుష తెలిపారు. ఎకరానికి 12 కిలోల చొప్పున చల్లుకొని, 45 రోజుల తర్వాత పూత దశలో భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరిగి, వరి, మిర్చి పంటల దిగుబడులు పెరుగుతాయని ఆమె పేర్కొన్నారు. రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించి, కిలోకు రూ. 81.75 చొప్పున విత్తనాలు పొందవచ్చునని తెలిపారు.

# దేవుడిపై రాజకీయమా....!?

## బ్లాక్ మెయిల్ పార్టీ బీఆర్ఎస్...భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు...!

## అంత్యపుష్కరాలలో భక్తులకు సకల ఏర్పాట్లు...

## ప్రతి రూపాయికి పూర్తి లెక్కలున్నాయి...

## మీడియా సమావేశంలో దేవస్థానం చైర్మన్ అవధాని మోహన్ శర్మ వెల్లడి

*మహాదేవపూర్, జూన్ 1, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరిగాయని ప్రతిపాదనలు, తీర్మానాలు ఆన్లైన్ టెండర్ల ద్వారా కేటాయించబడ్డాయని మీడియా సమావేశంలో శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అవధాని మోహన్ శర్మ తెలిపారు. వారు మాట్లాడుతూ..దేవస్థానం అభివృద్ధిపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదని మోహన్ శర్మ అన్నారు. సరస్వతి అంత్య పుష్కరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.34 కోట్లు కేటాయించి పలు అభివృద్ధి, మౌలిక సదుపాయాల పనులు చేపట్టిందన్నారు. ఈ నిధులకు సంబంధించిన ప్రతి పని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ప్రతిపాదనలు, తీర్మానాలు పూర్తి చేసి ఆన్‌లైన్ టెండర్ల ద్వారా కేటాయించబడిందని తెలిపారు. ఖర్చు చేసిన ప్రతి రూపాయికి సంబంధించిన పూర్తి లెక్కలు ప్రభుత్వ రికార్డుల్లో అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.



**భక్తులకు సకల ఏర్పాట్లు...**

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు సరస్వతి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నది తీరంలో టెంట్లు, చలువ పందిల్లు, తాగునీటి సౌకర్యం, భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించామని చెప్పారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కృషితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ అభివృద్ధికి రూ.198 కోట్ల నిధులు మంజూరు చేశారని, ఇప్పటికే అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగిందని గుర్తుచేశారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ పర్యవేక్షణలో గత మూడేళ్లుగా ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. భక్తుల కోసం దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది పుష్కరాల 12 రోజుల పాటు నిరంతరం సేవలందించారని, తీవ్రమైన ఎండలను సైతం లెక్కచేయకుండా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకునే విధంగా కృషి చేశారని అన్నారు. ఇలాంటి సమయంలో దేవుడిపై , దేవస్థానాలపై అవమానకర వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడ్డారు,

**బీఆర్ఎస్ అంటే బ్లాక్‌మెయిల్ రాష్ట్ర సమితి...!**

ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ అవధాని మోహన్ శర్మ బిఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. బిఆర్ఎస్ అంటే తెలంగాణ రాష్ట్ర సమితి కాదని , బ్లాక్‌మెయిల్ రాష్ట్ర సమితిగా మారిందని ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, దేవాలయాలు, భక్తుల విశ్వాసాలను రాజకీయాలకు వాడుకోవద్దని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు, రాష్ట్ర అభివృద్ధి పనులపై ప్రజలకు పూర్తి అవగాహన ఉందని, నిరాధార ఆరోపణలు చేసే వారి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం, దేవాదాయ శాఖ, ఆలయ పాలకవర్గం సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్తలు గంధసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, మంచినీళ్ల దుర్గయ్య, అశోక్, సత్యం, అడ్డూరి శ్రీధర్, సీతారాం, కుంభం పద్మ, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న విగ్రహానికి విరాళం

*గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త*

గౌడ యూత్ అసోసియేషన్, పట్టణ గౌడ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గూడూరులో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసే దిశగా



పనులు చేపడుతున్న క్రమంలో విగ్రహాన్ని స్వచ్ఛందంగా అందజేసేందుకు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బుడిగె సతీష్ గౌడ్ ముందుకొచ్చారు. ఈ మేరకు గూడూరులోని సనాతన శివాలయం ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విగ్రహానికి కావలసిన ఆర్థిక సహాయ చెక్కును సంఘాల ప్రతినిధులకు సతీష్ గౌడ్ అందజేశారు. విగ్రహానికి అయ్యే ఖర్చును పూర్తిగా తానే భరిస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ యూత్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కప్పల అనిల్ కిషోర్, పానుగంటి అజయ్ కుమార్ లతో పాటు పలువురు యూత్ అసోసియేషన్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గూడూరు ఎఫ్ఆర్ఓ గా ప్రసాదరావు

*గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త*



గూడూరు అటవీ క్షేత్రాధికారిగా జి ప్రసాదరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా గూడూరులో పనిచేస్తున్న ఎఫ్ ఆర్ ఓ సురేష్ మహబూబాబాద్ రేంజ్ కి బదిలీ కాగా ఖమ్మం జిల్లా జూలూరుపాడు రేంజ్ నుండి బదిలీపై వచ్చిన ప్రసాదరావు గూడూరు ఎఫ్ఆర్ఓ గా సోమవారం విధుల్లో చేరారు. ఇదిలా ఉండగా గూడూరు డిఆర్ఓ గా పనిచేసిన మాధవి కూడా బదిలీపై వెళ్లగా ఆమె స్థానంలో బదిలీపై వచ్చిన ఎం ఆర్ పి రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీల ప్రక్రియలో భాగంగా గూడూరు రేంజ్ నుండి ఎఫ్ ఆర్ ఓ తో పాటు ఇద్దరు డిఆర్ఓ లు, ముగ్గురు ఎఫ్ ఎస్ ఓ లు, పలువురు ఎఫ్ బి ఓ లు ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్ళగా వారి స్థానాల్లో గూడూరు రేంజికి బదిలీపై వచ్చినవారు సోమవారం విధుల్లో చేరారు.

# గూడూరు ఎఫ్ డి ఓ బదిలీ

*గూడూరు జూన్ 1 ప్రభాతవార్త*

గూడూరు వన్యప్రాణి విభాగం డివిజన్ అధికారిగా ( ఎఫ్ డి ఓ ) ఇంతకాలం ఇక్కడ విధులు నిర్వహించిన చంద్రశేఖర రావు ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలోకి ఎవరు బదిలీపై రాకపోవడంతో ఉన్నతాధికారులు ఇల్లందు ఎఫ్ డి ఓ కృష్ణమాచారికి గూడూరు ఎఫ్ డి ఓ గా ఇంచార్జి బాధ్యతలు అప్ప చెప్పినట్లు తెలిసింది.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

*గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త*

మండలంలోని వెంగంపేట గ్రామానికి చెందిన తౌటిరెడ్డి రాఘవరెడ్డికి సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన రూ.1.60 లక్షల ఆర్థిక సహాయం చెక్కును ఆ గ్రామ ఉపసర్పంచ్ కట్ల విష్ణు సోమవారం ఆయనకు అందజేశారు. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ సహకారంతో సిఎంఆర్ఎఫ్ నుండి ఈ ఆర్థిక సహాయం మంజూరు చేయించినట్టు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ శివకృష్ణ, జర్పుల ఈర్యా పాల్గొన్నారు.






# బదిలీ పై వెళ్తున్న అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

*గంగారం జూన్ 01,ప్రభాతవార్త*

అటవీశాఖ లో ఇటీవల జరిగిన బదిలీ లో గంగారం రేంజ్ నుండి ఇద్దరు డీఆర్వో లు,ఇద్దరు సెక్షన్ అధికారులు, 15 మంది బిట్ అధికారులు బదిలీ



పై వెళ్తున్న సందర్బంగా గంగారం అటవీ కార్యాలయం అధికారి మంగీలాల్ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ సన్మాన వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమం లో బదిలీ పై వెతున్న, డి ఆర్ ఓ, కరుణానాయక్, సతీష్, సెక్షన్ అధికారులు, లక్ష్మణ్, బాల,పలువురి బిట్ అధికారులకు శాలువాతో సన్మానం చేసి సత్కరించారు అనంతరం బదిలీ పై వెతున్న అధికారులు మాట్లాడుతూ వారి గతం గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేసారు, బదిలీ పై వెళ్తున్న అధికారులకు వీడ్కోలు పలుకుతూ నూతన అధికారులకు స్వాగతం పలికారు ఈ కార్యక్రమం లో గంగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు, ఈర్ప సూరయ్య మాజీ జడ్పీ టీసి, ఈసం రమా అటవీ శాఖ అధికారులు, పాల్గొన్నారు

# బకాయి వేతనాలు చెల్లించాలి

*గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త*

పంచాయితీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షుడు ఎండి మొయినుద్దీన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎంపీడీవో సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మొయినుద్దీన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం అందజేయడం జరిగిందని, కార్మికులకు కనీస వేతనంగా నెలకు రూ. 26 వేలు చెల్లించాలని, రూ. 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు దహన సంస్కారాల ఖర్చుల కింద రూ. 30 వేలు చెల్లించాలని, ఆరు మాసాల బకాయి వేతనాలు చెల్లించాలని, ప్రతి నెల ఒకటిన కార్మికులకు వేతనాలు అందించేలా చర్యలు చేపట్టాలని తమ వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైదం కుమారస్వామి, బత్తుల వెంకన్న, ముత్తయ్య, ఖాసీం, నేమిలి సాంబయ్య, రమేష్, కూల్ సింగ్ పాల్గొన్నారు.



# కాళేశ్వరం త్రివేణి సంగమంలో మంత్రి గడ్డం వివేక్, ఎంపీ వంశీకృష్ణ పుష్కర స్నానాలు

**గోదావరి పుష్కరాల కోసం రూ. 1000 కోట్లు**

**మంత్రి గడ్డం వివేక్ వెల్లడి**

**ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట**



**మహాదేవపూర్, జూన్ 1, ప్రభాతవార్త**

రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సోమవారం కాళేశ్వరంలోని గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతి నదుల పవిత్ర త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించారు. అనంతరం వారు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చే ఏడాది ఘనంగా గోదావరి పుష్కరాలు.....ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ మాట్లాడుతూ.. త్రివేణి సంగమ పవిత్ర స్థలంలో ప్రజలందరూ పుష్కర స్నానాలు ఆచరించడం సంతోషకరమన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, ఆయురారోగ్యాల కోసం భగవంతుని ఆశీస్సులు అందరికీ లభించాలని ప్రార్థించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించ తలపెట్టిందని, ఇందుకోసం సుమారు రూ. 1000 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. గోదావరి పరివాహక ప్రాంతాలతో పాటు నది ప్రవహించే అన్ని జిల్లాల్లోనూ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. 200 కోట్లతో కాళేశ్వరం అభివృద్ధి....రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో కాళేశ్వరం దేవాలయ అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రహదారుల విస్తరణ, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, గోదావరి పుష్కరాలు ప్రారంభం కావడానికి ముందే అన్ని పనులను పూర్తి చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన మొదటి విడత నిధులను ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి పథంలో సాగాలి... పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ...ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించడం అత్యంత పవిత్రమైన అనుభూతినిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, సరస్వతి అమ్మవారి, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. పుష్కరాల ఏర్పాట్లు విజయవంతంగా సాగుతుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆలయ దర్శనానంతరం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ, అర్చకులు మంత్రి గడ్డం వివేక్, ఎంపీ వంశీకృష్ణలకు అమ్మవారి జ్ఞాపికను బహూకరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల**

**శాఖ మంత్రి శ్రీధర్ బాబు**



**కాటారం, జూన్ 1, ప్రభాతవార్త**

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు మంజూరు పత్రాలను అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎన్ గార్డెన్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కాటారం, మల్హర్, మహాదేవపూర్, మహా ముత్తారం మండలాలకు చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుని సోమవారం పెద్ద ఎత్తున నాలుగు మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. మంజూరైన లబ్ధిదారులు 45 రోజులలోగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో అర్హులకు లబ్ధి జరగలేదని ఈ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తూ ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నా మన్నారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు సరిపడ ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ఒక సంవత్సరంలో 20 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను మహిళలకు అందించామని తెలిపారు. మహిళలను బస్సులకు అధిపతులు చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు 45 రోజులలోగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. మూడు విడుతల లబ్ధిదారుల అకౌంట్లో డబ్బు జమవుతుందని పూర్తి పారదర్శకంగా 360డిగ్రీలలో ఏఐ టెక్నాలజీ ద్వారా లబ్ధిదారుల విచారణ ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఇందిర మహిళల లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాల అందజేసి నిర్మాణం పూర్తి చేసేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారుజసోమవారం మొదటి విడతలో నిర్మాణాలు జరిపిన ఇందిరమ్మ ఇళ్లను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఆర్డిఓ రవీందర్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, ఉపాధి హామి పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల సమ్మయ్య, పిఏసిఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ధరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, పెండింగ్లో ఉన్న ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఎండ తీవ్రత ఉన్న నేపథ్యంలో



మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజావాణిలో 142ధరఖాస్తులు రాగా పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్, జెడ్పిసీఈవో పురుషోత్తం, మధుసూదన రాజు, వెంకటేశ్వర్లు, పవన్‌కుమార్, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మే నెలలో 119 శాతం బొగ్గు ఉత్పత్తి

**వర్షాకాలంలో సమస్యలు రాకుండా చర్యలు**

**సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి**

**భూపాలపల్లి, జూన్01, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలో గత మే నెలలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి చేయటం జరిగిందని సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మే నెలలో ఉత్పత్తి లక్ష్యం 2.38 లక్షల టన్నులు కాగా 2.83 లక్షల టన్నులను సాధించటంతో పాటు రవాణా చేయటం జరిగిందన్నారు. మే నెలలో రికార్డు ఉత్పత్తి 119 శాతం నమోదు చేశామన్నారు. అధికారులు, ఉద్యోగులు ఉత్పత్తి పెంపు లక్ష్యాలను సాధించటం కోసం సమిష్టి కృషి చేయాలని, ప్రస్తుత పరిస్థితులలో ఉత్పత్తి సామార్ధ్యంను పెంచుటకు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అన్ని విభాగాల ఉద్యోగులు తమ భాద్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఉత్పత్తి పెంపు దిశగా పనిచేయాలన్నారు. ఎస్‌డిఎల్ యంత్రాల పనిగంటలను పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందుకు అవసరమైన ప్లానింగ్ అమలు చేయాలని సూచించారు. గైర్హాజర్ శాతం తగ్గించటం ద్వారా ఉత్పత్తి స్థాయిని గణనీయంగా పెంచవచ్చని, ఈ దిశగా కార్మికులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. క్రమశిక్షణతో కూడిన హాజరు, సమయపాలన, బాధ్యతాయుతమైన పనితీరు సంస్థ అభివృద్ధిలో కీలకమని అన్నారు. ప్రతి ఉద్యోగి వర్కింగ్ పర్మిషన్ సహా అన్ని భద్రతా నియమాలను పాటించాలని, రక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యంను సహించబోదని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. అదే విధంగా వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపద్యంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా విషయంలో ఎలాంటి అంతరాయం కలగకుండా సమగ్ర ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. గనులు, బొగ్గు నిల్వ ప్రాంగణాలు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, పంపింగ్ వ్యవస్థలను పూర్తి స్థాయిలో సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వకాకుండా అవసరమైన ప్రాంతాల్లో అదనపు మోటార్లు, పంపులను అందుబాటులో ఉంచాలని, బొగ్గు రవాణాకు ఉపయోగించే రహదారులను మరమ్మతు చేసి ఎటువంటి అవరోధాలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# పేదల సొంతింటి కల నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల అందజేత**

**మహాముత్తారం, జూన్ 1, ప్రభాతవార్త**

రాష్ట్రంలో నిరుపేద, గృహహీన కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాల (ప్రొసీడింగ్స్) పంపిణీ కార్యక్రమం జోరుగా సాగుతోంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు ఈ ప్రొసీడింగ్ పత్రాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల వలె కాకుండా, ఎటువంటి రాజకీయ పక్షపాతం లేకుండా కేవలం అర్హతనే ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు తమ సొంతింటి కల నెరవేరుతున్నందుకు ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేశారు. పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, గృహ నిర్మాణంశాఖ పీడీ లోకీలాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తికి మారుపేరు వెంగళ మురళి జిల్లా విద్యాధికారి గిరిరాజు గౌడ్

**దర్మసాగర్, జూన్ 1 (ప్రభాతవార్త):**

ఉపాధ్యాయ వృత్తికి మారుపేరు వెంగళ మురళి అని హనుమకొండ జిల్లా విద్యాధికారి గిరిరాజు గౌడ్ కొనియాడారు. ధర్మసాగర్ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంగళ మురళి పదవీ విరమణ సన్మాన సభ ఆదివారం హనుమకొండలోని ప్రత్యేక వేడుకల మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి గిరిరాజు గౌడ్ మాట్లాడుతూ, ప్రధానోపాధ్యాయుడిగా వెంగళ మురళి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తాను పనిచేసిన పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందించిన 15 మంది ఉపాధ్యాయులను గుర్తించి, తన పదవీ విరమణ సందర్భంగా దీవెన టీచర్స్ అవార్డులు అందించడం ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. కొత్తగా జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన తనకు పదో తరగతి మూల్యాంకనంలో చీఫ్ కోడింగ్ ఆఫీసర్‌గా వెంగళ మురళి అందించిన సేవలు ఎంతో నచ్చాయని తెలిపారు. ఉపాధ్యాయుల ప్రతిభను గుర్తించి వారికి అవార్డులు అందించడం అభినందనీయమని కొనియాడారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన వెంగళ మురళికి సభలో పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, వెంగళ మురళి కుటుంబ సభ్యులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

## రైతులను కష్టపెడితే కాంగ్రెస్ కు పుట్టగతులుండవు

**మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి**

**పరకాల జూన్ 1( ప్రభాత వార్త )**



రైతులను కష్టపెడితే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలను గుర్తించడం లేదన్నారు. పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ సగం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు అష్టకష్టాలు పడి పండించిన పంటను విక్రహించేందుకు సైతం నరక యాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దానికి తోడు రైస్ మిల్లర్ల యజమానులు, లారీ డ్రైవర్లు దోపిడీకి పాల్పడుతూ రైతులను దోచుకుంటున్నారని చెప్పారు. వానాకాలం పంటల సాగుకు రైతులు సిద్ధమవ్వాల్సిన సమయం వచ్చిందని ఇప్పటికి కూడా అటు ధాన్యం పోక, చేతిలో డబ్బులు లేక, విత్తనాలు ఎరువులు కొనలేక, చేసిన అప్పులు కట్టలేక రైతు నానా రకాలుగా అవస్థలు పడుతున్నారని అన్నారు. ఆసరాగా ఉండి రైతును ఆదుకోవాల్సిన ప్రభుత్వం రైతుల బతుకులతో ఆటలాడుతుందన్నారు. రైతులు వరి వేయొద్దు పంటల మార్పిడి చేయాలంటారు, ఏ పంటలు వేయాలి, కచ్చితంగా పంటను కొనుగోలు చేస్తాం, మద్దతు ధర ఎంత ఇస్తామని ప్రభుత్వం నుంచి కచ్చితమైన హామీని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలం సమీపించి నందున ఎరువులు అందుబాటులో ఉంచి ఆన్లైన్ యాప్ ప్రమేయం లేకుండా.. నేరుగా రైతులకు అందించాలని పేర్కొన్నారు

## గూడూరులో ఓం సాయి తాపీ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా గుడెల్లి రాజు ఏకగ్రీవం.

**.కమలాపూర్: ప్రభాతవార్త.**

కమలాపూర్: మండలంలోని గూడూరు గ్రామంలో ఓం సాయి తాపీ సంఘం నూతన కమిటీ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైందిసంఘ అధ్యక్షుడిగా గుడెల్లి రాజు, ఉపాధ్యక్షుడిగా పాక భరత్, ప్రధాన కార్యదర్శిగా శిర సాంబయ్య, సహాయ కార్యదర్శిగా బండి వెంకటేష్, కోశాధికారిగా మామిడిశెట్టి వేణుగోపాల్ బాధ్యతలు స్వీకరించారు. ఉప్పుల రవి, కుమ్మరి సాంబయ్య, ఉప్పల తిరుపతి, గాలిబ్ రాజు, గాజుల భద్రయ్యలను సలహాదారులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గుడెల్లి రాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కుల వృత్తిని కాపాడుకోవడంతో పాటు సంఘ సభ్యులందరి సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. అందరినీ కలుపుకొని, సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ప్రభుత్వ పథకాలు ప్రతి కార్మికుడికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. "ఐకమత్యమే మన బలం" అని పేర్కొన్న ఆసభ్యుల సహకారం ఎంతో అవసరమని కోరారు. నూతన కార్యవర్గానికి గ్రామస్తులు, సంఘ పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు.

## పంట పొలాలలో మంటలు.. అప్రమత్తమైన పోలీసులు

**నడికూడ జూన్ 01(ప్రభత వార్త)**



:దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని రామకృష్ణాపూర్ గ్రామ శివారు పంట పొలాలలో వ్యర్థాలు అకస్మాత్తుగా మంటలు అంటుకొని చెలరేగటంతో గ్రామ ప్రజలు పోలీసు లకు సమాచారం అందించడంతో వెంటనే పరకాల ఏసీపీ సతీష్ బాబు, శాంపేట రూరల్ సీఐ వై .సుధాకర్ రెడ్డి శాయంపేట ఎస్సై పరమేశ్వర్, దామెర పోలీసు సిబ్బందితో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అప్రమత్తంగా వ్యవహరించి ఫైర్ ఇంజన్ ను మరియు వాటర్ ట్యాంకర్ లతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. గ్రామ సర్పంచ్ పెళ్లి లక్ష్మీ రాజు, ఉప సర్పంచ్ యార ప్రవీణ్ రెడ్డి గ్రామస్థుల సహకారంతో ట్రాక్టర్ డోజర్లతో మంటలు మరింత వ్యాపించకుండా నివారించారు. ఈ ఘటనలో ఎలాంటి నష్టం జరగలేదు. రైతులు వేసవి కాలంలో పంట పొలాలలో వ్యర్థాలు కాల్చకూడదని, గాలి వల్ల మంటలు వ్యాపించి గ్రామంలోకి వచ్చి ప్రాణ నష్టం వాటిల్లుతుందని, గ్రామస్థుల ఇట్టి ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపినారు. పోలీసులు త్వరితగతిన స్పందించి మంటలను ఆర్పినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసినారు

## జన్మదిన, సందర్భంగా అనాధలకు పనులు పంపిణీ



**కాజీపేట్ మండల్ జూన్01(ప్రభాతవార్త)**

సి.రాము హైకోర్టు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ జన్మదినం సందర్భంగా కాజీపేట్ ఫాతిమా నగర్ లోని సెయింట్ ఆన్స్ ఓల్డ్ ఏజ్ అనాధ ఆశ్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ వుమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ చైర్మన్ మహమ్మద్ మొయినుద్దీన్ ఆదేశాల మేరకు వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రతినిధులు సంపెట.సుధాకర్ స్టేట్ ప్రెసిడెంట్ కుమ్మరి.సంపత్ స్టేట్ సెక్రటరీ అల్లం సందీప్, వరంగల్ జిల్లా అధ్యక్షులు పరమేష్, రాజేష్, సంతోష్, దాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధులు అనాధలకు పండ్లు, అన్నదానము పంపించేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన...ఎమ్మెల్యే



**నడికూడ, జూన్ 01 (ప్రభత వార్త):**

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి, నూతన గోదాములు, పరకాల ఇందిరా మహిళా డైరీ కి సంబంధించి బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్స్ భవనాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి

**రాయపర్తి ప్రభాతవార్త జూన్ 1**

పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. ఈ రోజు రాయపర్తి మండలం, కొత్తూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గద్దె మాధవరావు తండ్రి కీ,, శే,, గద్దె హనుమయ్య దశదినకర్మ సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన.. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ,తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, కొత్తూరు గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, మండల ముఖ్య నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, మచ్చ రమేష్, చెవ్వ కాశీనాదం కొత్తూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అప్పడి నరసింహారావు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కందికట్ల యాకయ్య, భూక్యా పరమేష్, నాయకుడు సోమ్లా నాయక్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ఎమ్మెల్యే నాయిని, డీసీసీ అధ్యక్షులు ఇనగాల దశ దిశా నిర్దేశం

**జూన్ 01, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:హనుమకొండలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ వెస్ట్ డివిజన్ ఇంచార్జ్ లతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చించి, శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. డివిజన్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ లెవెల్ ఏజెంట్లు సమన్వయంతో పనిచేస్తూ.. కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, చనిపోయిన మరియు డబుల్ ఓట్ల తొలగింపు ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బూత్ కమిటీలు చురుగ్గా పనిచేసి ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో విజయం సాధించాలంటే పోలింగ్ బూత్ స్థాయి నుంచే పార్టీ పటిష్టంగా ఉండాలని, అందులో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అత్యంత ముఖ్యమైనదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన యువతీ యువకులకు ఓటు హక్కు వచ్చేలా చొరవ చూపాలని, పార్టీ క్యాడర్‌కు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో ఉద్రిక్తత.

**.బీబీనగర్ జూన్. 1 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించలేదనే ఆరోపణలతో వివాదం చెలరేగింది. గ్రామ సర్పంచ్ తోపాటు పాలకవర్గ సభ్యులలు పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసే సమయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తెర తీసుకొని రిబ్బన్ కట్ చేశారని ఆరోపణ చేశారు. ఈ అంశంపై ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఘర్షణకు దారితీసింది. సంఘటన స్థలంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, స్థానిక నాయకులు పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నాలు చేశారు. కానీ పరిస్థితి సర్దుకొక పోలీస్ స్టేషన్ లో ఇరువర్గాలు ఫిర్యాదు చేసుకున్నారు. బ్రాహ్మణపల్లి లో జరిగిన సంఘటనపై స్థానిక పోలీసులు దురుసుగా ప్రవర్తించారంటూ పై అధికారులకు సర్పంచ్ వర్గీయులు ఫిర్యాదు చేశారు.